# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 20, జూన్ 2024 | 16 పేజీలు


## టెక్స్‌టైల్స్ అండ్ హ్యాండ్లూమ్ శాఖపై కలెక్టర్ సమీక్ష



2లో...

సిరిసిల్ల బ్యూరో, జూన్ 19, ప్రభాతవార్త: టెక్స్‌టైల్స్ అండ్ హ్యాండ్లూమ్ శాఖపై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీక్ష నిర్వహించారు.



2లో...

- కార్పొరేటర్ నుంచి కేంద్రమంత్రి బీజేపీలోనే సాధ్యం
- రాష్ట్ర, కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధికి అధిక నిధులు తెస్తాను
- నేడు సెల్యూట్ తెలంగాణ కార్యక్రమానికి తరలిరండి
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- కేంద్ర మంత్రిగా తొలిసారి కరీంనగర్‌లో అడుగుపెట్టిన సంజయ్‌కు అపూర్వ స్వాగతం

### కార్యకర్తలారా...

# కేంద్ర మంత్రి పదవి మీ భిక్షే

కరీంనగర్, ప్రభాతవార్త: తనకు కేంద్ర మంత్రి పదవి దక్కడం కరీంనగర్ ప్రజలతోపాటు కార్యకర్తలు పెట్టిన భిక్షేనని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కార్యకర్తలారా.. ఆనాడు నాతో కలిసి మీరు కేసీఆర్ మూర్ఖపు పాలనపై పోరాడితే లాఠీ దెబ్బలు తిన్నరు, కేసులు ఎదొర్కన్నారనీ తెలిపారు. జైళ్లకు వెళ్లారు, రక్తం చిందించారన్నారు.. ప్రజా సంగ్రామ యాత్రలో నాతో కలిసి అడుగులో అడుగు వేసుకుంటూ కష్టాలను లెక్క చేయకుండా 155 రోజులపాటు 1600 కిలోమీటర్లకుపైగా నడిచారన్నారు. బీజేపీ పార్టీ బలోపేతం కోసం ఎంతో కష్టపడ్డారని చెప్పారు. అందుకే ప్రస్తుతం నాకీ పదవి వచ్చిందన్నారు. ఈ పదవి మీరు పెట్టిన భిక్షే, ప్రజలకు, కార్యకర్తలకే ఈ పదవిని అంకితమిస్తున్నా అని వ్యాఖ్యానించారు. బుధవారం కేంద్ర మంత్రి హోదాలో తొలిసారి కరీంనగర్‌కు విచ్చేసిన బండి సంజయ్‌కు అడుగడుగునా అపూర్వ స్వాగతం లభించింది. ఈ సందర్భంగా కరీంనగర్‌లో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు.



2లో...

### నాణ్యమైన విద్య అందించడమే

## లక్ష్యంగా చర్యలు

### రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు

మంథని-ప్రభాతవార్త: పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. బుధవారం మంత్రి శ్రీధర్‌బాబు మంథని పట్టణంలో ఉన్న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంత్రి పరిశీలించారు. పాఠశాలలో ఉన్న తరగతి గదులు, లంచ్ రూమ్, స్పోర్ట్స్ వింగ్, ల్యాబ్, గ్రంథాలయం, టాయిలెట్స్‌ను మంత్రి శ్రీధర్‌బాబు తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన మౌళిక వసతుల కల్పన పనుల వివరాలను మంత్రి ఆరా తీశారు.

## మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరం



16లో...

- తల్లిదండ్రులకు తెలియకుండా మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసులు
- జిల్లా వ్యాప్తంగా వారం రోజుల్లో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో 361 వాహనాలు సీజ్
- కౌన్సిలింగ్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల బ్యూరో, జూన్ 19, ప్రభాతవార్త : మైనర్లకు వాహనాలు ఇవ్వడం, నడుపమని ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.

### కిరాణ షాపుల్లో విచ్చల విడిగా

# మద్యం అమ్మకాలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త : నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణా, గంజాయి సరఫరా, గుడుంబా విక్రయం, బెల్ట్ షాపుల నిర్వాహణ వంటి వాటిని అరికట్టేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతుంటే కొన్ని గ్రామాల్లో కిరాణ దుకాణాల్లోనే అక్రమంగా బెల్ట్ షాపుల నిర్వాహణ కొనసాగిస్తూ అక్రమ మద్యం విక్రయాలు జరుపుతున్నారు.

- ఆలయం పక్కనే మద్యం అమ్మకాలు
- పట్టించుకోని అధికార యంత్రాంగం



2 లో..





# కార్యకర్తలారా... కేంద్ర మంత్రి పదవి మీ భిక్షే

**మొదటి పేజి తరువాయి...**

ఈ పదవి మీరు పెట్టిన భిక్షే, ప్రజలకు, కార్యకర్తలకే ఈ పదవిని అంకితమిస్తున్నా అని వ్యాఖ్యానించారు. బుధవారం కేంద్ర మంత్రి హోదాలో తొలిసారి కరీంనగర్‌కు విచ్చేసిన బండి సంజయ్‌కు అడుగడుగునా అపూర్వ స్వాగతం లభించింది. ఈ సందర్భంగా కరీంనగర్‌లో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి కరీంనగర్‌కు వచ్చానన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్‌కు, తెలంగాణ రాష్ట్రానికి సెల్యూట్ చేస్తున్నానని చెప్పారు. ఈ పదవి వచ్చిందంటే కరీంనగర్ ప్రజలు పెట్టిన భిక్షే, ప్రజలు ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపించడం వల్లే ఈరోజు మంత్రిగా మీ ముందున్నా అని తెలిపారు.

**కార్పొరేటర్ నుండి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఎదిగానంటే..** ఇది కేవలం బీజేపీవల్లే సాధ్యమైందన్నారు.. ముఖ్యంగా నేను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రంలో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం బీజేపీ కార్యకర్తలపై ప్రయోగించిన లాఠీదెబ్బలకు నాకు గుర్తింపు వచ్చిందన్నారు. బీఆర్ఎస్ మూర్ఖత్వ పాలనను నిరసించిన కార్యకర్తలను జైలుకు పంపడం ద్వారా నాకు గుర్తింపు వచ్చిందని తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న బీజేపీ కార్యకర్తలపై రౌడీషీట్లు తెరిచినందున నాకు గుర్తింపు వచ్చిందన్నారు.. ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో 155 రోజులు పాదయాత్ర చేసి 1600 కిలోమీటర్లు తిరిగగితే, నా అడుగులో అడుగు వేసి కార్యకర్తలు నడిచినందునే ఈ పదవి వచ్చిందన్నారు. అందుకే ఈ పదవి కార్యకర్తలకే అంకితమని చెప్పారు.. కార్యకర్తలు నా పక్షాన ఉండకుంటే.. లాఠీ దెబ్బలు తినకుంటే, జైలుకు వెళ్లకుంటే నాకు ఈ గుర్తింపు వచ్చేది కాదన్నారు. కేంద్ర మంత్రి పదవి అధికారం కోసమో, పదవులు అనుభవించడానికో లేదా అక్రమంగా సంపాదించుకోవడానికో కాదు, కానీ దేశ రక్షణ, ధర్మ రక్షణ, సమాజ సంఘటితం కోసం... తెలంగాణ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయడం కోసం ఉపయోగిస్తానని తెలిపారు.. రాజకీయాలకు అతీతంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఈ పదవిని ఉపయోగిస్తాన్నారు. నేను సిద్ధాంతం కోసం పనిచేసే కార్యకర్తను, దేశం కోసం, తెలంగాణ అభివృద్ధి కోసం పనిచేస్తానని మరోసారి స్పష్టం చేశారు. మోదీ, అమిత్ షా ఆదేశాల మేరకు పనిచేస్తాన్నారు. కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృసి చేస్తానన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు, ఎన్నికల తరువాత పూర్తిగా తెలంగాణ అభివృద్ధి, కరీంనగర్ అభివృద్ధి కోసమే పనిచేస్తానని తెలిపారు... నేడు కిషన్ రెడ్డి రాష్ట్రానికి రానున్న నేపథ్యంలో ఆయనతో కలిసి బేగంపేట విమానాశ్రయం నుండి బీజేపీ పార్టీ కార్యాలయానికి వెళుతున్నానని అన్నారు.. సెల్యూట్ తెలంగాణ పేరుతో నిర్వహించే ఈ కార్యక్రమానికి తెలంగాణలోని ప్రతి ఒక్కరూ తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.





# రేణుక ఎల్లమ్మతల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అన్నారం గ్రామంలో రేణుక ఎల్లమ్మతల్లి పట్నాలు, బోనాల పండుగ జాతర బుధవారం గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామగౌడ సంఘం అధ్యక్షుడు మార్క సంపత్‌గౌడ్, ఉపాధ్యక్షుడు అరెల్లి సంపత్‌గౌడ్, గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఇంటింటా బోనాలు చేసి డప్పు చప్పుళ్లతో ర్యాలీగా బయలుదేరి దేవాలయానికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రేణుక ఎల్లమ్మతల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కవ్వంపల్లికి ఘనంగా సన్మానం చేశారు. దేవాలయం అవరణలో భక్తుల సౌకర్యం కోసం గ్రామ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో త్రాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, మండల అధ్యక్షుడు రవీంద్రచారి, ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, గౌడసంఘం అధ్యక్షుడు మార్క సంపత్‌గౌడ్, మాజీ



సర్పంచ్ సంపత్‌గౌడ్, గసిగంటి సంపత్, కనకం అశోక్, రేమిడి తిరుమల్‌రెడ్డి, ప్రేమికుడు శ్రీనివాస్‌రెడ్డి, జడల రమేష్, మల్లికార్జున్, రామగిరి సంతోష్, ఉప్పునీటి రామస్వామి, అట్ల కొండయ్య, రోడ్డ శ్రీను, బందెల మహేందర్, రామగిరి సంతోష్, శంకర్, మూసకోయిల సుభాష్, ఎండీ.షరీఫ్, గౌడ సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కిరాణ షాపుల్లో విచ్చల విడిగా మద్యం అమ్మకాలు

**మొదటి పేజి తరువాయి...**

ఇబ్రహీంపట్నం మండలంలోని గోదూర్ గ్రామంలో ప్రధాన రహదారి వెంట జోరుగా బెల్ట్ దుకాణాలు, గ్రామంలోని కిరాణ దుకాణంలో ఓ మహిళ మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నారు. ఈ రెండు దుకాణాల్లో మద్యం విక్రయాలు సాగుతున్న విషయం అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇబ్రహీంపట్నం మండలంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాధికార వేలం పాటలు పాడి చట్ట వ్యతిరేకంగా బెల్ట్ దుకాణాలు పొంది మరి మద్యం అమ్ముతున్నారు. ఈ బెల్ట్ దుకాణాలకు ప్రభుత్వ అనుమతి పొందిన మద్యం దుకాణాల నుండి మద్యం సరఫరా జరుగుతుండడం గమనార్హం. గ్రామంలో సమయపాలన లేకుండా పగలు, రాత్రిళ్లు మద్యం లభించడంతో మద్యం మత్తులో యువత, ప్రజలు అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరిగితే బాధ్యులేవరని గ్రామస్తులు వాపోతున్నారు. అధికారులు నాటుసారాపై దాడులు నిర్వహించి బైండోవర్ చేస్తూ జరిమానాలు విధిసూ_ు చర్యలు తీసుకుంటుంటే ఈ బెల్ట్ షాపులపై కన్నేయకపోవడం, ఉదాసీనంగా వ్యవహరించడం పట్ల అంతర్యమేమిటో తెలియాల్సి ఉంది. గోదూర్ గ్రామంలో ఏకంగా దేవాలయం పక్కనే బెల్ట్ షాపు ద్వారా మద్యం విక్రయాలు సాగించడంతో ఆలయానికి వచ్చే మహిళలు, జనజీవనానికి తీవ్ర అసౌకర్యంగా మారింది. ఏది ఏమైనా అటు విచ్చలవిడిగా విక్రయిస్తూ యువత, గ్రామస్తులను చెడగొడుతున్న మద్యం అమ్మకాలను అరికట్టాలని, ఆలయం పక్కనే ఉన్న బెల్ట్ షాపు తొలగించి భక్తుల ఇబ్బందులు తొలగించాలని గ్రామస్థులు వేడుకుంటున్నారు.

**బెల్ట్ షాపులు నిర్వహిస్తే కేసులు తప్పవు : ఎక్సైజ్ సీఐ**

మండలంలోని ఏ గ్రామంలోనైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తూ మద్యం విక్రయాలు సాగించడం చట్ట వ్యతిరేక పనులని, బెల్ట్ షాపులు నిర్వహిస్తే దాడులు చేసి కేసులు నమోదు చేస్తామని మెట్‌పల్లి ఎక్సైజ్ సీఐ అన్నారు. గోదూర్ గ్రామంలో బెల్ట్ షాపుల నిర్వాహణపై వివరణ కోరగా బెల్ట్ షాపుల నిర్వాహకులు ఎంతటి వారైన వదిలిపెట్టమని హెచ్చరించారు. ఇప్పటికే రాజేశ్వర్‌రావుపేట్ గ్రామంలోని బెల్ట్ షాపులపై దాడులు చేపట్టి మద్యం పట్టుకొని కేసులు నమోదు చేశామన్నారు.

## టెక్స్‌టైల్స్ అండ్ హ్యాండ్లూమ్ శాఖపై కలెక్టర్ సమీక్ష

**మొదటి పేజి తరువాయి...**



బుదవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో టెక్స్‌టైల్స్ అండ్ హ్లాండ్యామ్ డిడి, ఎడిలతో కలెక్టర్ చర్చించారు. ఈ సందర్బంగా అధికారులు తమ శాఖ వివరాలను పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. అనంతరం జిల్లాలో పవర్ లూమ్స్ ఎన్ని ఉన్నాయి..? నేత కార్మికులు ఎంత మంది ఉన్నారు.. తదితర వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. నేత కార్మికులకు ఏఏ పథకాలు అమలు చేస్తున్నారు...? టెక్స్‌టైల్స్ పార్క్, అపెరల్ పార్క్ ఇంకా ఏమైనా పరిశ్రమలు ఉన్నాయా అంటూ అధికారును అడిగారు. ఈ సమావేశంలో టెక్స్‌టైల్స్ అండ్ హ్యాండ్లూమ్ డిడి అశోక్‌రావు, ఏడి సాగర్, టిఎస్ఐఐసీ జోనల్ మేనేజర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా చర్యలు

**మొదటి పేజి తరువాయి...**




ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన చాలా మంది గొప్ప స్థానాలకు చేరుకున్నారని,ప్రస్తుతం మన సమావేశంలో ఉన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,పోలీస్ అధికారులు,తామంతా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నారని,చిన్నారులందరిని గొప్ప మానవ వనరులుగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.విద్యార్థులు తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని,ప్రభుత్వం తరపున అన్ని రకాల వసతులు కల్పించడం జరుగుతుందని అన్నారు.పాఠశాల ఉన్నత తరగతులకు డిజిటల్ తరగతులు ఏర్పాటు చేశామని అన్నారు.పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని మంత్రి సూచించారు.

## ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు

**- రోగులకు పండ్లు బ్రెడ్‌లు పంపిణీ**



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జన్మదినం పురస్కరించుకుని మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం ప్రధాన రహదారిలో కేక్ కట్‌చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం సామాజిక ఆరోగ్యకేంద్రంలోని రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లుతో పాటు మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీ నిధుల దుర్వినియోగంపై జూనియర్ అసిస్టెంట్, బిల్ కలెక్టర్‌ల సస్పెన్షన్

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** పంచాయతీ నిధుల దుర్వినియోగంపై గంభీరావుపేట మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ జూనియర్ అసిస్టెంట్ శిరీష, బిల్ కలెక్టర్ శ్రీహరిని సస్పెండ్ చేస్తూ జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య బుధవారం ఉత్తర్వులు జారిచేశారు. జూనియర్ అసిస్టెంట్ శిరీష విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించి గ్రామంలో వసూలు చేసిన ఇంటి పన్నులు రూ. 12,93,921 ట్రెజరీలో జమ చేయకుండా దుర్వినియోగానికి పాల్పడినట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు. బిల్ కలెక్టర్ శ్రీహరి గ్రామంలో వసూలు చేసిన ఇంటి పన్ను రూ. 2,40,100 ట్రెజరీలో జమ చేయకుండా దుర్వినియోగానికి పాల్పడినట్లు పంచాయతీ అధికారి జారిచేసిన ఉత్తర్వులో వివరించారు. మండల పంచాయతీ అధికారి నివేదికానుసారం జూనియర్ అసిస్టెంట్, బిల్ కలెక్టర్‌లను సస్పెండ్ చేస్తూ జిల్లా పంచాయతీ అధికారి ఉత్తర్వులు జారిచేశారు.

# ఆస్తి తగాదాలతోనే దారుణహత్య

## 8మంది నిందితుల రిమాండ్

కోరుట్ల, ప్రభాతవార్త

మండలంలోని మోహన్‌రావుపేట్ గ్రామంలో ఈ నెల 16న కోటే రాజేష్ అనే వ్యక్తికి అతని కుటుంబ సభ్యుల మధ్య ఉన్న ఆస్తి తగాదాలతోనే రాజేష్‌ను హత్య చేసినట్లు కోరుట్ల సీఐ సురేష్ బాబు తెలిపారు. రాజేష్ హత్య కేసులో 8మంది నిందితులు కోటే రాజేష్, కోటే రాకేష్, కోటే గంగారాజం, కోటే మానస, కోటే మల్లు, మంచాల లక్ష్మీ, కోటే గంగరాజం, మంచాల రాజేశంలను స్థానిక పోలీసు స్టేషన్‌లో అరెస్ట్ చూపి వివరాలు వెల్లడించారు. సీఐ సురేష్‌బాబు కథనం ప్రకారం కోటే రాజేష్‌తో తన కుటుంబ సభ్యుల భూమి విషయంలో గత కొంత కాలంగా గొడువలు జరుగుతున్నారు. ఈ క్రమంలో కోటే రాజేష్ అట్టి వివాదాస్పద భూమింలో బాత్‌రూంలు నిర్మాణం చేపడుతుండగా అట్టి విషయంలో సైతం కొంత గొడవ జరుగగా, ఆట్టి భూమి వద్దనే రాజేష్‌ను చంపేందుకు పథకం రచించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 16న కోటే రాజేష్‌ను వివాదాస్పద



భూమి వద్ద ఉండడాన్ని గమనించి అతనిపై సుత్తె, కర్రలతో దాడి చేసి, కత్తితో పొడిచి పారిపోయారు. గాయాలపాలైన రాజేష్ ఈ నెల 17న ఉదయం కరీంనగర్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని భార్య కోటే లాస్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టగా 8మంది నిందితులను ఈ నెల 18న మోహన్‌రావుపేట్, వల్లంపల్లి గ్రామాల్లో అరెస్ట్ చేశామన్నారు. నిందితులను కోర్టు ఎదుట హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు.

## నేరాలు-దారుణాలు

# అంగన్వాడీలో ఫ్రీ స్కూల్ ఎడ్యుకేషన్ పై శిక్షణ

తిమ్మాపూర్,ప్రభాతవార్త:



,కరీంనగర్ రూరల్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలం ఎల్ యం డీ కాలనీలోని దుర్గాబాయ్ మహిళ శిశువికాస కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్యపై అంగన్వాడీ టీచర్లకు బుధవారం ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు.సీడీపీఓ ఆధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాఆర్డీఓ శ్రీధర్,డిడబ్ల్యూఓ సరస్వతి హాజరయ్యారు.అంగన్వాడీ టీచర్లకు ప్రి స్కూల్ ఆక్టివిటీస్ పై సలహాలు ,సూచనలు చేశారు.ప్రీస్కూల్‌కి సంబందించిన,ప్రియ దర్శిని,పూర్వ ప్రాథమిక విద్యా కరదీపికలోని అంశాలపై సరియైన పద్ధతిలో శిక్షణ సరగాలని సూచించారు.అంగాన్వాడీ టీచర్లకు ట్రేయినర్లు శిక్షణ ఇవ్వాలన్నారు.శిక్షణకు ఐదు మండలాల నుంచి టీచర్లు హాజరవుతారని తెలిపారు.జూన్19 నుంచి జూలై 10 వ తేది వరకు శిక్షణ తరగతులు కొనసాగుతాయని వివరించారు. కార్యక్రమంలో సీడీపీఓ సబితా,ఏసీడీపీవో శ్రీలత సూపర్వైజర్లు,పోషణ అభియాన్ సిబ్బంది,టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ రాకతో రాజన్న ఆలయంపై దేశ వ్యాప్త చర్చ జరిగింది



- రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తా
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

వేములవాడ, ప్రభాతవార్త.

ఎన్నికల సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం సందర్శనతో దేశ వ్యాప్తంగా ఆలయంపై చర్చ జరిగిందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని బుధవారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దర్శించుకున్న అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఢిల్లీలో జరిగిన సమీక్ష సమావేశంలో వేములవాడ దేవస్థానం చరిత్ర, పవిత్రతను ప్రధానికి వివరించామని తెలిపారు. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 43వేల మెజారిటీని వేములవాడ నియెజక వర్గం నుంచి అందించారని, ఈ సందర్భంగా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వేములవాడను మరిచే ప్రసక్తే లేదని, నియోజక వర్గ ప్రజలను, కార్యకర్తలను, నాయకులను మర్చిపోనని అన్నారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి తన సాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. గతంలో ఆలయాన్ని అభివృద్ధి చేయాలనే తపన తనలో ఉండేదని, అయినా గత ప్రభుత్వం సహకరించలేదని అన్నారు. ఆలయ అభివృద్ధికి 400 కోట్లు ఇస్తానని గత ముఖ్యమంత్రి కెసిఆర్ ఇవ్వకపోగా, ఇక్కడి ఆలయ నిధులను తరలించడానికి ప్రయత్నం చేశాడని అన్నారు. రాజేరాజేశ్వర స్వామి ఆలయ నిధులను ఎవరైతే అక్రమంగా తింటారో... మోసం చేస్తారో... ఇచ్చిన హామీలను నెరవేర్చరో వారికి స్వామివారు తగిన గుణ పాఠం చెబుతారని అన్నారు. వేములవాడ దేవస్థానానికి శట గోపం పెట్టిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని, ప్రసాద్ స్కీం కింద వేములవాడ దేవస్థానంను అభివృద్ధ చేస్తా అంటే వారు చేయలేదనని, తనను చేయనివ్వలేదని అన్నారు. కొండగట్టు, నల్గొండ మీదుగా రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని టెంపుల్ కారిడార్‌గా అభివృద్ధి చేస్తామంటే సహకరించలేదని అన్నారు. దేవస్థానాల అభివృద్ధి విషయంలో రాజకీయ బేషాజాలకు పోవద్దని అన్నారు. దేవస్థాన అభివృద్ధిని ఎవరూ అడ్డుకుంటున్నారు... ఎవరు కుట్ర చేస్తున్నారనేది రాజరాజేశ్వర స్వామి, లక్ష్మీనరసింహ స్వామి, కొండగట్టు అంజన్నకు తెలుసునని అన్నారు. రాజకీయాలను పక్కన పెట్టి ఇప్పుడున్న ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభివృద్ధికి సహకరిస్తారని భావిస్తున్నానని అన్నారు. దేవాలయంలో కనీస సౌకర్యాలు లేక భక్తులు, పేద ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. ఆలయ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, కేంద్రాన్ని ఒప్పించి అభివృద్ధి చేస్తానని, రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు.

# తాటి చెట్లను నరికిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలోని తాటి వనంలో నిత్యం కల్లు పారే తాటి చెట్లను బుధవారం ఉదయం కుక్కల రవి తండ్రి కొమురయ్య నరికివేశారు. దీంతో గీత కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పిల్లల కరుణాకర్ మాట్లాడుతూ... ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడి గీతా కార్మికుల పొట్ట కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. గీత కార్మికుడి కుటుంబం నిత్యం తాటి చెట్లు ఎక్కి కుటుంబాన్ని పోషించేకునే పరిస్థితి ఉన్నటువంటి తరుణంలో ఇలాంటి వ్యక్తి తాటి చెట్లను నరకడం వలన ఉపాధీ కోల్పోయి గౌడన్నలు రోడ్డుపై పడే పరిస్థితి ఏర్పడుతుంది. ఇతని పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆబ్కారి అధికారులకు, ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గీతా కార్మికులు జక్కు సదయ్య, కొండపాక బాలరాజు, కొండ శంకర్, కొండపాక రాజు, పిల్లల సుధాకర్, పిల్లల శ్రీనివాస్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:

భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ముఖ్య అతిథిగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ హజరై 53 కేజీల భారీ కేక్ ను కట్ చేశారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు పటాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరి అయిన మహిళలకు వొడితల ప్రణవ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి బ్రేడ్, అరటి పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో కల్పిస్తున్న వసతులు, ఆసుపత్రి వైద్య సిబ్బంది వివరాలు తెలుసుకోని మరింత మెరుగగా వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి కిరణ్ కుమార్, గూడూరు స్వామి రెడ్డి, సొల్లు బాబు, చరణ్ పటేల్, మేకల తిరుపతి, కౌర్ సుగుణాకర్ రెడ్డి, ఖాజీపేట శ్రీనివాస్, ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, నేరెళ్ళ మహేందర్ గౌడ్, కోమల్ రెడ్డి, సందమల్ల బాబు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు, హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ చల్లూరి రాహుల్, మిడిదొడ్డి శ్రీనివాస్, దేశిని కోఠి, ఆలేటి సుశీల, లంకదాసరి



లావణ్య, యేముల పుష్పలత, పానుగంటి కిరణ్ రెడ్డి, మల్లీశ్వరి, రమేష్, దాసరి సదానందం, బిఆర్ గౌడ్, దుబాసి బాబు, టేకుల శ్రావణ్, చంద్రశేఖర్, సమ్మెట సంపత్, కడారి తిరుమల, షీలగాని లక్ష్మి, మోరే తిరుపతి, నరేష్, సాయి, నవీన్, రత్నాకర్, కిరణ్ రెడ్డి, సొల్లు సునీత, పుల్ల రాధ, ఎండి. తాసిఫ్, ఎండి. సాధీక్, విష్ణు, సురేష్, గణేష్, ఐలయ్య, రాఘువేంద్ర, బిఆర్ ముక్క రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

చిట్యాల, జూన్ 19, ప్రభాతవార్త :

చిట్యాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు కేక్‌కట్ చేశారు. ఈకార్యక్రమంలో మేడిశెట్టి ఉమా శంకర్, ఏనుగు అంజిరెడ్డి, రెముడాల మధు, బొబ్బల రాంరెడ్డి, రంగా వెంకన్న, ఒకలా అశోక్, ఎద్దులపల్లి కృష్ణ, పోషబోయిన నరసింహా, జటా చంద్రకాంత్, దేశపాక రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొలనూర్ లో " ప్రాజెక్ట్ ఐరన్ హెల్త్ చిల్డన్ " కార్యక్రమం

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం కొలనూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోహిణి ఫౌండేషన్ హైద్రాబాద్ వారి ఆధ్వర్యంలో " ప్రాజెక్ట్ ఐరన్ హెల్త్ చిల్డ్రన్ " కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని విద్యార్థులందరికి రక్తంలో హిమోగ్లోబిన్ పరీక్ష, దంత వైద్యులచే దంత పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులను పంపిణీ చేశారు. దంత వైద్యుల సూచనలతో పాటు అందరికి టూత్ బ్రష్, పేస్ట్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో డా. సాయి శృతి, డా. విదీష, డా. శ్రీ హైందవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. యేసుదాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సార కాలుతున్న బీడీ కార్మికుల జీవితాలు.. పొగ చూరుతున్న పరిశ్రమ ఉపాధి చూపేనా.?



మేడిపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని గ్రామాల్లో ఉన్న బీడీ కార్మికుల బ్రతుకులు ఉపాధి లేక పొగ చూరుతున్నాయి. 1970లో యాభై సంవత్సరాల క్రితం అంకురించిన పరిశ్రమ ఇంతితై వటుడింతయై అన్నట్లుగా ఎదిగింది. రెండు మూడు దశాబ్దాలు భాగానే నడిచింది కానీ గత కొద్ది కాలంగా చేతి నిండా పని.. చాట నిండా తంబాకు దొరకక పని చేసినా ఫలితం లేకుండ వుంది వారి పరిస్థితి. పలు గ్రామాల్లో ప్రభుదాస్, కిషోర్ దాస్, గణేష్ బీడీ, చార్‌బాయ్ బీడీ, దేశాయి బ్రదర్స్ బీడీ, సాల్బె వాగ్రే, 30 నంబర్ ఇలా చాలా రకాలుగా వారి వారి బ్రాంచీలను ఏర్పాటు చేసుకొని కార్మికులకు పని కల్పించారు. ఒక్కొక్క హెడ్ ఆఫీస్ కింద వెయ్యి నుండి 1500 కార్మికులు పని చేస్తారు. దాంట్లో పీఎఫ్ మరియు నాన్ పీఎఫ్ కార్మికులుంటారు. పీఎఫ్ కార్మికులకు 1000 బీడీలు చేస్తే రూ.245 నుండి రూ. 250 వరకు మజూరి ఇస్తారు. నాన్ పీఎఫ్ వాళ్ళకు రూ. 200 నుండి రూ. 210 వరకు మజూరి చెల్లిస్తారు. ప్రస్తుతం కొన్ని కంపెనీలు కార్మికులు చేతినిండా పని ఇచ్చేలావున్నా మరి కొన్ని సాల్బె వాగ్రే లాంటి కంపెనీలు కార్మికులకు నెలకు 10 నుండి 12 రోజులు మాత్రమే పనిని ఇస్తున్నాయి. ఇలా పని ఇవ్వడం వలన సంవత్సరానికి 130 నుండి 150 రోజులు మాత్రమే హాజరు నమోదు అవుతుంది. కార్మికులు పీఎఫ్ డబ్బులతో పాటు సర్వీసు పందు పొందాలంటే ప్రతి సంవత్సరం 180 రోజుల నుండి 210 రోజులు హాజరు తప్పనిసరి అనే నిబంధన వుంది. కానీ వారు ఇలా హాజరు తక్కువగా వున్నందున పీఎఫ్ ఉన్న కార్మికురాలు రాజీనామా చేసినప్పుడు సర్వీసు డబ్బులు నష్టపోవాల్సి వస్తుంది. ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి పని చేస్తున్న కార్మికులకు నాణ్యమైన ఆకు ఇవ్వకపోవడంతో వారే కమీషన్ ఎజెంట్ వద్ద లేదా ప్రైవేటుగా ఆకు కొనుక్కొని బర్రీ చేయాల్సిన దుస్థితి. వెయ్యి బీడీలకు సింగల్ తోక బీడీలకు 650 గ్రాములు, డబుల్ తోక బీడీలకు 550 గ్రాములు నాణ్యమైన ఆకు ఇవ్వాలి కానీ దాని బీడీ బీడీ తయారు చేసే క్రమంలో



కత్తిరిస్తే కనీసం 100 నుండి 300 బీడీలు చుట్టే ఆకు తక్కువగా వస్తుంది. ఇలా నష్టపోయిన ఆకు కార్మికులే కొని నింపాల్సిన పరిస్థితి. ఇంతకుముందు మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్ నుండి వచ్చే ఆకు నాణ్యంగా వుండేది. ఇప్పుడు మహారాష్ట్ర నుండి తెస్తున్న ఆకు బీడీ తయారికి అనుకూలంగా లేకపోవడం వలన కార్మికులు నష్టపోవాల్సి వస్తుంది. పీఎఫ్ కలిగిన కార్మికులైన నాన్ పీఎఫ్ కార్మికులైనా కమీషన్ ఎజెంట్‌కు ప్రతినెల కార్డుపైన 1000 నుండి 1500 బీడీల మంజూరి చెల్లించాల్సి వస్తుంది. అంటే దాదాపుగా 250 నుండి 350 రూపాయలు నష్టం భరించాల్సి వస్తుంది. ఇలా బీడీలు చుట్టే కార్మికులు సరిపడ పనిలేక ఉపాధి హామీ లేదా ఏదైనా కూలీ పనులకు వెళ్ళాల్సి వస్తుంది. ఉపాధి హామీకూలీ పనులకు వెళ్ళిన కార్మికులకపై యాజమాన్యం ఆధార్‌కార్డు నంబర్‌తో లేబర్ ఆఫీసర్‌కు ఫిర్యాదు చేస్తున్నారు. ఇలా ఇతర పనులు రాక వున్నా పని చేయలేక ప్రతినిత్యం తంబాకు ఘాటుతో అనేక ఆరోగ్య సమస్యల్ని ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం అండగా వుండి బీడీ పరిశ్రమ నిర్వీర్యం కాకుండా చూస్తేనే మనగడ వుంటుంది లేదంటే కొన్ని సంవత్సరాల్లో అంతరించే ప్రమాదం వుందని కార్మికులు ఆందోళన చెందుతున్నారు.

# కోరుట్ల వార్త

## మహిళ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఏకగ్రీవం



మేడిపల్లి, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో మహిళ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా జిల్లా రమ్య, ఉపాధ్యక్షులుగా దేశవేని రమ్య, కార్యదర్శిగా ఆర్మూర్ లత, డైరెక్టర్లుగా తోపారపు రేఖ, తోపారపు మానస, ఐలేని లావణ్య, ఆర్మూర్ లత,దువాక రజిత, ఆర్మూర్ సూరమ్మలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



మేడిపల్లి, ప్రభాతవార్త:

కథలాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాయితి నాగరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర దేశాన్ని ఒక్క తాటిపైకి తెచ్చారని, బీజేపీ కుట్రలను తిప్పికొట్టి భారత రాజ్యాంగాన్ని కాపాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ అజీమ్, పీసీసీ కార్యవర్గ సభ్యులు తొట్ల అంజయ్య, వెలిచాల సత్యనారాయణ, అల్లకొండ లింగాగౌడ్, వెగ్యారపు శ్రీహరి, పంబల శంకర్, ఊరుమడ్ల కృష్ణచారి, వర్దినేని లింగారావు, అంగ మహేష్,, పంజాల సత్యనారాయణ, ఎండీ నసర్, మార్గం శ్రీనివాస్, గాండ్ల మోహన్, బూస గంగారెడ్డి, కలికోట సతీష్, అల్లకొండ శ్రీకాంత్, అమెట ప్రేమ కుమార్, దమ్మ తిరుపతి రెడ్డి, బోధను నర్సయ్య, కృష్ణ హరి, ఎండీ మొయినొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



కోరుట్ల, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను కోరుట్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జువ్వాడి భవన్‌లో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్ ఆధ్వర్యంలో బర్త్‌డే కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ రాజకీయాల్లో రాణిస్తూ ప్రధాని పీఠాన్ని అధిరోహించాలని దేవున్ని ప్రార్థిస్తున్నామన్నారు. అనంతరం నిరాశ్రయులకు కాంగ్రెస్ నాయకులు చెట్‌పల్లి రంజిత్‌గుప్తా ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏ ర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్‌గౌడ్, ఉపాధ్యక్షుడు నయీం, మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, యూత్ అధ్యక్షుడు రిజ్వాన్, నాయకులు మేకల నర్సయ్య, నజ్జు, ఎండి.అన్వర్, సోగ్రాబీ, అక్బర్, రజియొద్దీన్, సత్యనారాయణ, విజయ్‌కుమార్, రమేష్, రియాజ్, భూమయ్య, అ శోక్, భాస్కర్, రూపలత, శంకర్, ప్రసాద్, సంతోష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:

మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆదేశాల మేరకు నిర్వహించారు. పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ నబి మాజీ ఉప సర్పంచ్ రవిందర్‌రెడ్డి,యాకుబ్,రాయాత్ పాషా, బర్కం రాజేందర్, పిట్టల రమేష్, శ్రీనివాస్, నారాయణ, భార్గవ్, గంగాధర్, జైనుద్దీన్, నారాయణ,తదితరులు

## ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త

భారతీయులందరూ ఛత్రపతి శివాజీ మహారాజ్ వారసులుగా మారాల్సిన సమయం ఆసన్నమైందని జగిత్యాల జిల్లా ప్రచారక్ బుర్రా లోకేష్ అన్నారు. ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హిందూ సామ్రాజ్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ తన జీవితంలో పరమత సహనం, స్త్రీల పట్ల గౌరవం కలిగి ఉండేలా తల్లి జిజియా మాత నుండి నేర్చుకొని భారతీయులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. హిందూ సంస్కృతి, సం ప్రదాయాలను కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క హిందువుపై ఉందన్నారు. ఛత్రపతి శివాజీ పట్టాభిషేక వార్షికోత్సవం జరిగిన సందర్భంగా హిందూ సామ్రాజ్య దివాస్ జరుపుకుంటామని, హిందూ సంస్కృతి, హిందూ సమాజాన్ని అగ్రగన్యుడిగా పేరు గాంచిన వీరుడు ఛత్రపతి శివాజీ అని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడువాలన్నారు. ఈ కార్యక్రమంలో విభాగ్ వ్యవస్థ ప్రముఖ్ రాజగంగాధర్, జిల్లా సహ వ్యవస్థ ప్రముఖ్ గట్ల శివకుమార్, నగర కార్యకారిని గంగుల రాజ్‌కుమార్, రాజశేఖర్, ప్రసాద్, చిట్యాల శివ, మార్గం నరేష్, బద్రి సృజన్, రొండి రవి, అనీల్, స్వయం సేవకులు, బీజేపీ నాయకులు, విశ్వహిందూ పరిషత్ నాయకులు, ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## న్యాయం జరిగేవరకు పోరాడుతాం

వెంకటాపురం(నూగూరు),జూన్19,ప్రభాతవార్త:

గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరహారదీక్షలు పదవరోజుకి చేరాయి యాకన్నగూడెం ఆదివాసీ మహిళలకు జిపిస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మెడలో పూలమాలవేసి దీక్షలను ప్రారంభించి వారి మద్దతును తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ కొమరంబీం కాలనీ వాసులు చేస్తున్న భూపోరాటం న్యాయబద్ధం అయినది అని గత పది రోజులుగా రిలేనిరహార దీక్షలు చేస్తున్న అధికారులకి పట్టింపులేదని ఆదివా సీలు సాగు చేసుకుంటున్న భూమిపై పోలీసులు అంక్షలు విధిచడం దారుణం అన్నారు వారికి న్యాయం జరిగేంత వరకు పోరాటం కొనసాగిస్తాం అన్నారు . జిపిస్పి కార్యనిర్వాహక అధ్యక్షుడు పూఎం ప్రతాప్, యాకన్నగూడెం ఆదివాసి మహిళలు, కొమరబీమ్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# సక్షమ్ భారత్ సమర్ధ భారత్



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా సక్ష్యం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా దివ్యాంగ సేవ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సక్ష్యం అధ్యక్షులు దయాకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లా ప్రాంత వాసులకు సక్ష్యం సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దివ్యాంగ సేవా కేంద్రం గత 6 సంవత్సరాల నుండి వివిధ రకాల దివ్యాంగుల సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. డాక్టర్ వేద ప్రకాష్ మాట్లాడుతూ చెవిటి మూగ సమస్యతో బాధపడుతున్న వారికి ప్రణవ అన్న కార్యక్రమం దృష్టి మాధ్యమంతో బాధపడుతున్న వారికి కాంబ కార్యక్రమం మానసిక వైకల్యంతో బాధపడుతున్న వారికి ధీమహి అన్న కార్యక్రమం ఏర్పాటు చేసి వారి యొక్క ఆరోగ్య సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు.జగిత్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాటిపాముల సురేష్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 14వ తారీఖున ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా తలసేమియా,సికిల్ సెల్,హిమోఫిలియా రక్త బాధితుల కోసం రక్త నిధిని ఏర్పాటు చేశామని చెప్పడం జరిగింది.ఈ సందర్భంగా వివిధ ప్రకోష్టులకు బాధ్యులను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సక్ష్యం జగిత్యాల జిల్లా కార్యదర్శి, శ్రీకూర్మాచలం రఘునందన్,రక్త నిధి ప్రకోష్టగా మంజూరు అలీ ప్రణవ ప్రకోష్టగా నసీమ, కాంబా(కంటి చూపు) ప్రకోష్టగా డాక్టర్ అశోక్, మహిళా ప్రముఖ్‌గా గంటా వాణిని నియమించారు. ఈ కార్యక్రమంలో గద్దం మహిపాల్‌రెడ్డి, ఎ.అశోక్‌రావు, గాలిపెల్లి నర్సయ్య, నాగభూషణం, చిత్తారి మధుకర్, కస్తూరి శ్రీధర్, కొలిచాల రవీందర్, కస్తూరి వెంకటరమణ, వేముల చంద్రశేఖర్, చెన్నాడి మధురిమ, ఎ.సాగర్, మొదలైన వారు పాల్గొన్నారు.

## జగిత్యాల వార్త

## మిగిలిన పోస్టులకు ప్రమోషన్లు ఇవ్వాలి : తపస్



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : మంగళవార జరిగిన స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్లలో మిగిలిన పోస్టులకు ప్రమోషన్లు ఇవ్వాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ కోరింది.ఈ మేరకు బుధవారం జిల్లా విద్యాధికారి డాక్టర్ బి.జగన్మోహన్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంగళవారం జరిగిన స్కూల్ అసిస్టెంట్ తత్సమాన క్యాడర్ల ప్రమోషన్‌లు ఆన్‌లైన్‌లో జరపడం వల్ల ఒక ఉపాధ్యాయుడికి ఒకటి కంటే ఎక్కువ సబ్జెక్టులో ఒకరికి రెండు ఒకరికి మూడేసి చొప్పున ప్రమోషన్ ఆర్డర్లు వచ్చాయి. దీంతో సీనియర్ లిస్టులో కింద ఉన్న ఉపాధ్యాయులు నష్టపోయారు. కావున ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకొని విద్యాశాఖచే ప్రకటించబడ్డ అన్ని సబ్జెక్టుల మిగులు పోస్టులకు వెంటనే ప్రమోషన్ అవకాశం కల్పించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యాక్షుడు అయిల్నేని నరేంద్రరావు,రాష్ట్ర ఉపాధ్యాక్షులు వొడ్నాల రాజశేఖర్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య, బోయినపల్లి ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

## భీమారం మండల కేంద్రంలో ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు



భీమారం,ప్రభాతవార్త : భీమారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్‌పార్టీ తరుపున ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా కేక్‌కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండి వారి సేవలు దేశానికి అందించడానికి ఆ దేవుని దీవెనలు ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో భీమారం మండల కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి,జిల్లా నాయకులు ఉరుమడ్ల లక్ష్మణ్,నీరటి మల్లేశం,మండల ఉపాధ్యాక్షులు తోకల నర్సయ్య,బిసి సెల్ అధ్యక్షులు ముంజ కిషన్,ఉపాధ్యాక్షులు ఆదిరెడ్డి,కిషన్ సెల్ అధ్యక్షులు ఏలేటి మహేష్,మండల అధికార ప్రతినిధి ఎనుగంటి హరీష్,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ అరుణ్ సీనియర్ నాయకులు చెక్కపల్లి సంజీవ్,బొమ్మన ప్రశాంత్,పుల్లూరి దేవయ్య,పిడమల్ల గంగాధర్,ప్యాట నారాయణ,పుట్ట రాజేందర్,దువ్వాసి గంగాధర్,చెక్కపల్లి శంకర్,మొగుల్ల మధు,నురకంటి రాజారెడ్డి,పల్లి భూమయ్య,ఉమ్మడి రవి,చెక్కపల్లి భూమేష్,ఆర్మూరి ప్రవీణ్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ డిపార్ట్‌మెంట్ పరువు తీసిన ఎస్ఐని ఉద్యోగం నుంచి తొలగించాలి

### కామాంధుడైన ఎస్ఐపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు అత్యాచారం, బెదిరింపుల కేసు పెట్టాలి

### ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు



గోదావరిఖని, ప్రభాతవార్త. కామాంధుడైన భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ పోలీస్ పరిధిలోని కాళేశ్వరం ఎస్ఐని తక్షణమే పోలీస్ విధుల నుంచి తొలగించాలని పెద్దపల్లి జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు రాష్ట్ర డిజిపిని, ప్రభుత్వాన్ని కోరారు. తన స్టేషన్ పరిధిలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఒక దళిత కులానికి చెందిన కానిస్టేబుల్‌ను ఎస్ఐ కామ వాంఛతో రివాల్వర్‌తో బెదిరించి, బలవంతంగా అత్యాచారం చేసి పోలీస్ డిపార్ట్‌మెంట్ పరువు తీశారని అన్నారు. కామాంధుడైన, కాళేశ్వరం ఎస్ఐని విధుల నుంచి తొలగించాలని, ఎస్ఐపై అత్యాచారం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నత స్థాయి పోలీసు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఎస్ఐ పని చేసిన ప్రతి పోలీస్ స్టేషన్‌లో కూడా వివాదస్పదుడుగా మారి పై అధికారుల చేత చివాట్లు తిన్న బుద్ధి రాలేదని అన్నారు. తాను చేస్తున్న తప్పుడు పనులకు ఒక మంత్రి పేరు వాడుకోవడం సిగ్గుచేటని అన్నారు. తప్పుడు పనులు చేస్తున్న పోలీసులకు మంత్రి సపోర్ట్ చేయడం ప్రభుత్వం అప్రతిష్ట పాలవుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి, డిజిపికి సంబంధిత అధికారులకు ఎస్ఐని ఉద్యోగం నుంచి తొలగించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పక్షాన ఫిర్యాదు చేయనున్నట్లు బొంకూరి మధు తెలిపారు.

## నిరుపేద విద్యార్థిని ఉన్నత చదువుకు చేయూత



ధర్మపురి,ప్రభాతవార్త : ధర్మపురికి చెందిన అయ్యోరి అమూల్య అనే విద్యార్థినికి పాలిటెక్నిక్‌లో సీటు లభించగా కాలేజ్ ఫీజు రూ.15 వేలు చెల్లించడానికి డబ్బులు లేక ఇబ్బందులు పడుతుంది.ఇట్టి విషయాన్ని ధర్మపురికి చెందిన స్టూడెంట్ అడాప్షన్ ప్రోగ్రాం కన్వీనర్ గొల్లపల్లి గణేష్ తెలుసుకొని ఆమెకు దాతల ద్వారా సాయం చేయించాలని భావించాడు.తన మిత్రుడైన సారంగుల అమర్నాథ్‌కు సదరు విద్యార్థిని సమస్య గురించి వివరించారు.దాంతో అమర్నాథ్ స్పందించి మూడు సంవత్సర కళాశాల ఫీజు రూ.45 వేలు తమ స్వచ్ఛంద సంస్థ వికసిత్ భారత్ 2047 ద్వారా అందించడానికి ముందుకు వచ్చారు.ప్రస్తుత సంవత్సరం చెల్లించాల్సిన రూ.15 వేలు సదరు విద్యార్థినికి బుధవారం అందజేశారు.

## ఫోన్ రికవరీ చేసిన ఎస్ఐ .. బాధితునికి ఫోన్ అందజేత

మంగపేట జూన్19, మంగపేట మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన అన్వర్‌ఖాన్ తన మొబైల్ ఫోన్ పోయింది అని గత 6నెలల క్రితం మంగపేట పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఎట్టకేలకు సీఇఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ ఎక్కడ ఉందో గుర్తించి దానిని పట్టుకుని బాధితునికి నూతనంగా విధుల్లో చేరిన ఎస్ఐ టీవీఆర్ సూరి బుధవారం మంగపేట స్టేషన్‌లో ఫోన్‌ను అందించారు. మంగపేట మండల పరిధిలో ఎవరైనా ఫోన్‌ను పోగొట్టుకుంటే మంగపేట స్టేషన్‌లో పిర్యాదు చేయాలని ఆయన కోరారు.

## అధికారుల అండతో చేలరేగిపోతున్న మట్టి మాఫియా

### మట్టి టిప్పర్లను అడ్డుకున్న సుల్తాన్‌పూర్ గ్రామస్థులు



ఎలిగేడు,ప్రభాతవార్త : అధికారుల అండతో మండలంలో మట్టి మాఫియా చెలరేగిపోతుందని ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామస్థులు తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తూ బుధవారం వెదురుగట్ట గుట్ట నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్లను అడ్డుకున్నారు.ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ ఇష్టానుసారంగా మట్టిని తరలిస్తూ లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన రోడ్లను నాశనం చేస్తున్నారని మామూళ్ల మత్తులో అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గత కొంతకాలంగా వెదురుగట్ట గ్రామానికి చెందిన కొంతమంది మట్టి బ్రోకర్ల ద్వారా అధికారులకు మామూలు ఇస్తూ ఇష్టానుసారంగా మట్టిని వేరు జిల్లాలకు తరలిస్తున్నారని దీని ద్వారా సుల్తాన్‌పూర్ రోడ్లు ఎస్సారెస్పీ కాలువ గుంతలు పడి ద్విచక్ర వాహనాలు కూడా పోవడం ఇబ్బందిగా మారిందని వారు ఆరోపించారు. అధికారులు వచ్చేవరకు టిప్పర్లను వదిలిలేదని భీష్మించుకు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు మాట్లాడుతూ వెదురుగట్ట గుట్ట నుండి గత కొంతకాలంగా అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని అధికారులకు తెలియజేసిన అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన రోడ్లు మట్టి మాఫియా వల్ల చెడిపోయి ఇబ్బందిగా మారిందని ఇప్పటికైనా అధికారులు మామూళ్ల మత్తులో నుండి బయటపడి మట్టి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు.

# రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు

**మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:**
పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేంద్ర కాంగ్రెస్ పార్టీ యువ నేత రాహుల్ గాంధీ పుట్టిన రోజు పురస్కరించుకొని పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, తుమ్మలపల్లి రాంప్రసాద్, కోఆప్షన్ మాజీ వైస్‌చైర్మన్ మార్గం గంగాధర్, చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, పూదరి నర్సాగౌడ్, పిప్పెర రాజేశ్, ముభీం, షేక్ మహ్మద్, బాల్కొ మోహన్, సత్యనారాయణ, జాకీర్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఘనంగా రాహూల్ గాంధీ జన్మదిన వేడుకలు**

కాంగ్రెస్ పార్టీ అధినేత రాహూల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ ఆదేశాల మేరకు బుధవారం పట్టణంలోని ఆయన నివాస పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు ఎండీ షైసోద్దీన్ మాట్లాడారు. కోట్లాది దేశ ప్రజల గొంతుక భారత దేశ ఆశయసాధకుడు నేటి యువతరానికి ఆదర్శవంతుడైన రాహుల్ గాంధీ ఆలోచనలు ఆయన జీవితం భావితరానికి అనుసరణీయ మార్గమని కొనియాడారు. ఆయన ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉంటూ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వేముల శ్రీనివాసరావు, బర్ల వంశీ, పెంట ప్రణయ్, పల్లికొండ ప్రవీణ్, సింగని మారుతి గడప విమల్, రాజారెడ్డి, బన్నీ, అక్షయ్, శివ తదితరులు పాల్గొన్నారు.





# మెట్‌పల్లి వార్త



ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**మల్లాపూర్, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుప్రీ కోర్టు అడ్వకేట్ కొమిరెడ్డి కరం చందు ఆదేశాల మేరకు రాహుల్ గాంధీ జన్మదినం పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు మల్లాపూర్ మండల కేంద్రంలో కేక్ కట్ చేసి మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ జనరల్ సెక్రటరీ బోయిని హన్మాండ్లు, ఓబీసీ సెల్ మాజీ మండల అధ్యక్షుడు అశోక్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు తేలు నరేష్, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిలివేరి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ భీమన్న, ప్రధాన కార్యదర్శి పుప్పాల వినోద్, సీనియర్ నాయకులు ఉడిగిరి నర్సయ్య, గంగుల శ్రీనివాస్, ఎర్ర గంగారెడ్డి, యూత్ నాయకులు సంగ సందీప్ యాదవ్, వన్నెల అనిల్, సాయికిరణ్, హరీష్‌లు పాల్గొన్నారు.

## ఆర్‌పీఎల్ సీసన్ - 2 విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం

**మల్లాపూర్, ప్రభాతవార్త:**
రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్, స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేగుంట యువకులలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి గత 15 రోజులుగా నిర్వహిస్తున్న ఆర్‌పీఎల్ సీసన్ - 2 క్రికెట్ పోటీలలో విజేతగా నిలిచిన సురకంటి శ్రీనివాస్ రైజర్స్ జట్టుకి విన్నర్ కప్‌తో రూ. 20,000ల నగదు, రన్నర్ టీమ్‌గా నిలిచిన రషీద్ ఎర్త్ మూవర్స్ జట్టుకి ట్రోఫీతో పాటు రూ. 10,000 నగదుని అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, వీడీసీ చైర్మన్ మహబూబ అందజేశారు.



## గంగపుత్ర సంఘ సొసైటీ అధ్యక్షునిగా ఎన్నికైన పందిరి నాగరాజు



**మల్లాపూర్, ప్రభాతవార్త:**
గంగపుత్ర సంఘ సొసైటీ సంఘ అధ్యక్షునిగా పందిరి నాగరాజు ఎన్నికయినట్లు సంఘ సభ్యులు తెలిపారు. ఉపాధ్యక్షులుగా ఉట్నూర్ చంద్రశేఖర్, జనరల్ సెక్రటరీగా గడ్డం మహేందర్, క్యాషియర్‌గా లంబాడిపెల్లి రాజేందర్, కార్యవర్గ సభ్యులుగా పల్లికొండ శేఖర్, ఎల్ల నడిపి గంగారాం, గుమ్ముల నరేష్, అల్లిపురపు బాజయ్య, లంబడిపల్లి రాజులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పందిరి నాగరాజు మాట్లాడుతూ కుల అభివృద్ధికి పాటు పడుతానని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి మత్స్య శాఖకు వచ్చే సంక్షేమ పథకాలను సొసైటీ సంఘ సభ్యులకు అందే విధంగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## పేద, బడుగు, బలహీన వర్గాలకు ధైర్యాన్ని ఇచ్చిన గొప్ప నేత రాహుల్ గాంధీ

### ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**
భారత్ జోడో యాత్ర ద్వారా దేశంలో ఉన్న పేద, బడుగు, బలహీన వర్గాల సమస్యలను తెలుసుకొని వారికి అండగా ఉంటానని ధైర్యాన్ని ఇచ్చిన గొప్ప నాయకుడు రాహల్ గాంధీ అని కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కాంగ్రెస్ నాయకులు మాదరబోయిన రవి కుమార్ అన్నారు. రాహుల్ గాంధీ 55వ జన్మదినం సందర్భంగా రామగుండం కార్పొరేషన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కౌటం సతీష్ ఆధ్వర్యంలో వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వారు కేక్ కట్ చేసి, అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాహల్ గాంధీని భారత దేశ ప్రధానిగా చూడాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, మాదరబోయిన రవి కుమార్, మహంకాళి స్వామి, దీటి బాలరాజు, ఎండి.ముస్తాఫా, గట్ల రమేష్, నజీముద్దీన్, బొమ్మక రాజేష్, సన్నీ భాయ్, దూళికట్ట సతీష్, పెర్క జ్యోతి, లక్ష్మారెడ్డి, బిల్ల కొమురయ్య, క్రాంవుల డేవిడ్, సిరిపురం మహేష్, మీసాల సతీష్ తదితరులున్నారు. అదేవిధంగా రామగుండం కార్పొరేషన్ 7వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు కంకణాల మౌనిక రాజు ఆధ్వర్యంలో స్థానిక అమ్మపరివార్ ఆశ్రమంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా కేక్ కట్ చేసి పిల్లలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే తనయుడు ప్రతీక్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎం.రవికుమార్, రామగుండం కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదం వసంత రవి, యూత్ కాంగ్రెస్ నాయకులు కౌటం సతీష్, నజీమ్, సోషల్ మీడియా దూళికట్ట సతీష్, కిరణ్, మైనారిటీ సెల్ అధ్యక్షులు నజీముద్దీన్, ముబీన్, గౌస్ బాబా, మీసాల కృష్ణ, విశాల్ ఠాకూర్, వొడ్నాల ఓదెలు తదితరులున్నారు.






## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**హాజరైనా ఎమ్మెల్యే కవ్వంపల్లి, ప్రణవ్**

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండల కేంద్రంలో బుధవారం మాజీ ప్రధాని కుమారుడు, రాయ్‌బరేలి పార్లమెంట్ సభ్యుడు రాహల్ గాంధీ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీతో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గూటం హరి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. దీనికి ముఖ్య అతిథిగా మానకొండూర్ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ లు హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాహల్ గాంధీ త్యాగాల కుటుంబం నుండి వచ్చిన గొప్ప నేత, మన దేశం రాజ్యాంగబద్ధంగా నడవాలంటే రాహల్ గాంధీ సేవలు దేశానికి అవసరమని, రాబోయే కాలంలో మరిన్ని జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

**జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం....**

రాహల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని వీణవంక మండల కేంద్రంలో స్పందన సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. దీన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ ప్రణవ్ లు సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు ఎండి. సాహెబ్ హుస్సేన్, గంగాడి తిరుపతి రెడ్డి, చిన్నాల ఐలయ్య, రఘుపాల్ రెడ్డి, పంజాల సతీష్, మాదాసు సునీల్, మ్యాక వీరయ్య, రజాక్, ప్రశాంత్ పటేల్, గణేష్ రెడ్డి, రాంరెడ్డి, సమ్మిరెడ్డి, ఉపేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, వివిధ గ్రామాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఆర్వోపై విచారణ

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**
పురపాలక సంఘం జగిత్యాలలో రీజినల్ అప్పిలేట్ కమీషన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, వరంగల్ మున్సిపల్ కార్యాలయంలో పైలు తనిఖీ చేశారు. వి.ఎల్.టి మంజూరు గురించిన విషయంలో సస్పెండ్ కాబడినటువంటి బడుగు ప్రసాద్, రెవెన్యూ ఆఫీసర్‌పై శాఖపరమైన చర్యలు తీసుకొన్న విషయంలో, అట్టి విఎల్‌టి నెంబర్ కేటాయింపునకు సంబంధించిన ఫైళ్ల పరిశీలన చేసి, సంబంధిత రెవెన్యూ విభాగం అధికారుల నుండి సమగ్ర వివరములు తెలుసుకొనినారు. ఇట్టిదానిపై జరిగినటువంటి విచారణ, సవివరణమైన ఎంక్వైరీ రిపోర్టును కమిషనర్, డైరెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హైదరాబాద్‌కు తగు చర్యల నిమిత్తం ఇట్టి నివేదిక సమర్పించగలము. రీజినల్ డైరెక్టర్ కమ్ అప్పిలేట్ కమీషన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, వరంగల్ తెలియజేసినారు.

## కందికట్కూర్ ఎల్లమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

### మొక్కులు చెల్లించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### కొబ్బరికాయ కొట్టి మొక్కులు చెల్లించుకున్న జిల్లా పరిషత్ చైర్మన్ అరుణ



**ఇల్లంతకుంట, ప్రభాతవార్త.**

ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్ ఎల్లమ్మ జాతరలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ నేలకొండ అరుణలు బుధవారం నాడు అమ్మవారిని దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను శాలువాతో సన్మానించి, సత్కరించారు. మండల నాయకులు కూడా ప్రభుత్వ విప్‌ను, ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానం చేసి సత్కరించారు. జాతరలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు బిపి చెక్ చేశారు. ఎల్లమ్మ జాతరలో బోనాలు ఎత్తుకున్న మహిళలను ఎమ్మెల్యే సత్యనారాయణ నమస్కరించి పలకరించారు. జాతరలో ఇల్లంతకుంట మండల జడ్పీటిసి సిద్ధం వేణు పాల్గొని మొక్కులు చెల్లించచుకున్నారు. మండల పరిషత్ అధ్యక్షుడు వి.వెంకట రమణా రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి.రాఘవ రెడ్డి, మానకొండూర్ నియోజక వర్గం అధికార ప్రతినిధులు పసుల వెంకటి, అనంతారం ఎంపిటిసి తీగల పుష్పలత నాగయ్య, పెద్ద లింగాపురం ఎంపిటిసి కరివేద స్వప్న కరుణాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి గుడిసి ఐలయ్య యాదవ్, ముత్యం అమర్ గౌడ్, కిషోర్ గౌడ్, పాశం రాజేందర్రెడ్డి, కె.భాస్కర్‌రెడ్డి, అంతగిరి వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## కేంద్ర మంత్రికి శనిగరం స్టేజీ వద్ద స్వాగతం పలికిన ఇల్లంతకుంట బిజెపి నాయకులు



**ఇల్లంతకుంట, ప్రభాతవార్త.**

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు ఇల్లంతకుంట బిజెపి శ్రేణులు బుధవారం రోజున శనిగరం స్టేజీ వద్ద కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇల్లంతకుంట బిజెపి నాయకులు కేంద్ర మంత్రితో కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి సీనియర్ నాయకులు బత్తిని సాయిలు, అమ్ముల అశోక్, దేశెట్టి శ్రీనివాస్, బిజెవైఎం అధ్యక్షుడు వజ్జపెల్లి శ్రీకాంత్, బత్తిని స్వామి, శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

## వైఫల్యాలను ఎండగడుతూ దేశ ప్రజల అభ్యున్నతికి పోరాడుతున్న రాహుల్ గాంధీ

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ముచ్చెమటలు పట్టించేలా ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ దేశ ప్రజల అభ్యున్నతికి పోరాడుతున్న దేశానికి కాబోయే బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు ఆధ్వర్యంలో వేడుకలను స్థానిక రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత్ జోడో యాత్ర భారత దేశ వ్యాప్తంగా చేసి కాంగ్రెస్



పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చారని అన్నారు. రాహుల్ గాంధీ ఇలాంటి మరెన్నో పుట్టిన రోజు వేడుకలను జరుపుకోవాలని, రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

**మానకొండూర్, ప్రభాతవార్త :** ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు బుధవారం మానకొండూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీంద్రచారి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి పండ్లు పంపిణీ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, మహిళ అధ్యక్షురాలు దేవేంద్ర, జిల్లా అధకార ప్రతినిధి రామిడి తిరుపతి, పెంచాల రాజయ్య, డీసీసీ కార్యదర్శి గసిగంటి సంపత్‌మాదిగ, రామిడి తిరుమల్‌రెడ్డి, మర్రి ఓదెలు, చలిగంటి సంపత్, రేమిడి శ్రీనివాస్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు కొండ్ర సురేష్‌మాదిగ, కనకం అశోక్, ముక్కెర సతీష్, జడల రమేష్, రామగిరి సంతోష్, చలిగంటి ఓదెలు, కనకం కుమార్, మల్లికార్జున్, ప్రేమ్‌కుమార్, రామినేని రమణ, చంటి చంద్రయ్య, సునీల్, క్రాంతి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఇల్లంతకుంటలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

### రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుంది : ఎమ్మెల్యే కవ్వంపల్లి



**ఇల్లంతకుంట, ప్రభాతవార్త.**

ఇల్లంతకుంట మండల కేంద్రంతోపాటు పొత్తూరు గ్రామంలో కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. పొత్తూరు గ్రామంలో మానకొండూర్ నియోజక వర్గం ఎమ్మెల్యే కవ వ్వంపల్లి సత్యనారాయణ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలలో పాల్గొంటూ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని అన్నారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన కుటుంబానికి చెందిన నాయకుడు రాహుల్ గాంధీ అని ఆయన పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటు పడే వ్యక్తి రాహుల్ గాంధీ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా ఇల్లంతకుంట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి.రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి నాయకులు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆయా గ్రామాలలో జరిగిన రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలలో మానకొండూరు నియోజక వర్గం అధికార ప్రతినిధి పసుల వెంకటి, మండల పరిషత్ అధ్యక్షులు వి.వెంకట రమణారెడ్డి, నియోజక వర్గ యువజన సంఘం అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్, కరివేద స్వప్న, కరుణాకర్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు బాల పోచయ్యా, ఆకుల సత్యం, కేశవ రెడ్డి, కోమిటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాధవ రెడ్డి, బడుగు లింగం, మీడియా సెల్ కన్వీనర్ బెజ్జంకి శ్రీనివాస్, గొడుగు నరసయ్యా, ప్రసాద్, శ్రావణపల్లి రాకేష్ పాల్గొన్నారు.

## మల్లన్న సన్నిధిలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**ఓదెల, ప్రభాత వార్త:**

పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి ఆలయంలో కాంగ్రెస్ అగ్రనాయకులు, భావి భారతానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్ చేసిన అనంతరం భక్తులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న నియంత ప్రభుత్వం పై రాజీలేని పోరాటం చేస్తున్న పోరాట యోధుడు, ప్రజా నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. భావి భారతదేశానికి కాబోయే ప్రధాని అని, దేశ భవిష్యత్తు కోసమే నిరంతరం తపిస్తూ భారత్ జోడోయాత్ర ద్వారా దేశమంతా పాదయాత్ర చేసి ప్రజలను చైతన్య పరిచి వారి సమస్యలను పార్లమెంట్ లో వినిపించే వ్యక్తి రాహుల్ గాంధీ అని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణ రావు ఆదేశాల మేరకు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు స్వీట్లు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల శివ శంకర్, చింతకుంట వెంకట్ రెడ్డి, పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, నాగపురి రవి గౌడ్, తోట్ల రాములు, భోగే సురేష్, శ్రీనివాస్, తాత ఐలయ్య, మాటూరి రమేష్, మిట్టపల్లి కిరణ్, తోట కృష్ణ మొగిళి, కొమురయ్య, సూత్రాల స్వామి తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**పాలకుర్తి, ప్రభాత వార్త:**

మండలంలోని జీడి నగర్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ యువ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. రాహుల్ గాంధీ నాయకత్వం కాంగ్రెస్ పార్టీకి శ్రీరామరక్ష అని, ఆయన నాయకత్వంలోనే ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి తన ప్రతిభను చూపిందని అన్నారు. బిజెపి పార్టీకి చెమటలు పట్టించిన నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి రాహుల్ గాంధీ కృషి మరవరానిదని అభిప్రాయపడ్డాడు. దేశం కోసం ప్రాణాలను పణంగా పెట్టి కుటుంబం నుండి వచ్చిన నాయకుడు రాహుల్ గాంధీ అని, రానున్నరోజుల్లో ఆయన మరిన్ని పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పాత రవీందర్, మాజీ సర్పంచులు కట్టెకుల వేణుగోపాల్ రావు, దుర్గం జగన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భూత గడ్డల రమేష్ ముదిరాజ్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అరకాల సతీష్, డిసిసి మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ ఇబ్రహీం, సంపంగి, సంతోష్, సూర సంతోష్, బదావత్ శంకర్, నారా సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.




## మల్యాలలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**మల్యాల, ప్రభాత వార్త:**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం మల్యాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సోనియమ్మ గుడి వద్ద కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ బర్త్ డే కేక్ ను కత్తిరించి సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఆదిరెడ్డి, ఆనంద్ రెడ్డి, లక్ష్మారెడ్డి, లక్ష్మణ చారి, మరాఠి లక్ష్మి నారాయణ, శనిగరం తిరుపతి, రామాంజనేయులు, నక్క అనిల్, ప్రశాంత్, వెంకటేష్, లక్ష్మణ్, మారుతి, మల్లేశం పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాల పుస్తకాల డంప్‌ను పట్టుకున్న విద్యార్థి సంఘాల నాయకులు



- పుస్తకాల గదికి తాళం వేసి సీజ్ చేయించిన మండల విద్యాధికారి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఇల్లంతకుంట మండల కేంద్రంలోని కేరళ మోడల్ స్కూల్‌కు చెందిన పుస్తకాల డంప్ ఉన్న గదికి విద్యార్థి సంఘాల నాయకుల ఫిర్యాదుతో మండల విద్యాధికారి బుధవారం తాళం వేసి సీజ్ చేయించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఇల్లంతకుంట మండల కేంద్రంలోని కేరళ మోడల్ స్కూల్ పాఠశాలకు చెందిన వ్యాను పుస్తకాలను తీసుకెళ్తుండటంతో చూసిన ఇల్లంతకుంట మండల యువజన సంఘాల నాయకుడు మామిడి రాజు, మండల విద్యార్థి సంఘాల నాయకులు నాగరాజు, అనిల్, జస్వంత్‌లు అక్కడికక్కడే వ్యాన్‌ను ఆపివేశారు. అనంతరం పుస్తకాల డంప్ ఉన్న గదిని పనరిశీలించగా, లక్షల విలువజేసే పుస్తకాలు ఒక షట్టర్ గదిలో డంప్ చేసి ఉంచినట్లు విద్యార్థి సంఘ నాయకులు తెలుసుకున్నారు. ఈ విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతేగాకుండా జిల్లా, మండల, రాష్ట్ర విద్యాధికారులకు ఫోన్ ద్వారా సమాచారాన్ని విద్యార్థి సంఘ నాయకులు అందజేశారు. దాంతో ఇల్లంతకుంట మండల విద్యాధికారి ఎంఈఓ బి.బన్నాజీ సంఘటన స్థలానికి చేరుకొని ప్రైవేట్ పాఠశాలకు సంబంధించిన పుస్తకాల డంప్‌ను పరిశీలించారు. పుస్తకాలను ఎందుకు అమ్ముతున్నారని పాఠశాల కరస్పాండెంట్‌ను ఎంఈఓ ప్రశ్నించగా, జిల్లా అంతటా అమ్ముతున్నారనే జవాబు ఇచ్చారు. డంప్ చేసిన పాఠ్య పుస్తకాలను ఎంఈఓ పరిశీలించారు. పాఠ్య పుస్తకాలతోపాటు ఐఐటి, మెయిన్స్, జెఈఈ మెయిన్స్ పుస్తకాలు, పుస్తకాలకు వేసే కవర్లు మొదలైన వాటిని ఆయన పరిశీలించారు. అనంతరం సిఆర్‌పి నర్సయ్యచే పాఠ్య పుస్తకాలు ఉన్న గదికి తాళం వేసి సీజ్ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల యువజన సంఘాల నాయకుడు మామిడి రాజు, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకుడు మామిడి రాజు, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకుడు అనిల్, ఎబివిపి జిల్లా నాయకుడు అక్యం నాగరాజు, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు జస్వంత్, పాఠశాల కరస్పాండెంట్, హెచ్‌ఎంల సమక్షంలో పాఠ్య పుస్తకాలు ఉన్న గదిని సీజ్ చేయించారు. మండల విద్యాధికారి బన్నాజీ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ డిఈవో ఆదేశాల మేరకు తాను పుస్తకాల డంప్ వివరాలను సేకరిస్తున్నామని తెలిపారు. పుస్తకాలు ప్రైవేట్ పాఠశాలల వారు అమ్మరాదని నిబంధన ఉన్నప్పటికీ కేరళ మోడల్ స్కూల్ పాఠశాల వారు పుస్తకాలు బహిరంగంగా



అమ్మడంపై చర్య తీసుకునేందుకు గాను పై అధికారులకు సిఫారస్సు చేస్తానని ఎంఈవో అన్నారు. పుస్తకాలను ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారని సమాచారం తన వద్ద ఉన్నదని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రైవేట్ పాఠశాలలు పుస్తకాలు విక్రయించరాదని ఆయన తెలిపారు. మండలంలో ఏ ఇతర ప్రైవేట్ పాఠశాలలు కూడా నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలను కానీ విద్యార్థులకు సంబంధించిన ఇతర సామగ్రిని కూడా విక్రయించరాదని, అలా చేసినట్లు ఉంటే ఆయా పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని ఎంఈవో తెలిపారు. మండల యువజన సంఘాల నాయకుడు మామిడి రాజు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం అత్యధిక ధరలకు పాఠ్య పుస్తకాలను విక్రయిస్తున్నారని, ఇది క్షమించరాదని పేర్కొన్నారు. మండలంలో ఏ ప్రైవేట్ ఫాఠశాలలైన పాఠ్య పుస్తకాలు అమ్మినట్లు తేలితే కాంగ్రెస్ ప్రభుత్వ సహాయంతో అట్టి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకొని పాఠశాలలను మూసివేయిసాతమని మామిడి రాజు అన్నారు. డజన్ నోట్ బుక్కులకు 960 రూపాయలు వసూలు చేస్తున్నారని, జెఈఈ మెయిన్స్‌కు సంబంధించిన ఐఐటి మెయిన్స్‌కు సంబంధించిన పుస్తకాలను పాఠశాలల పిల్లలకు అమ్మడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రైవేట్ పాఠశాలల పుస్తకాల డంప్‌ను పట్టుకున్న వారిలో ఏబివిపి జిల్లా కన్వీనర్ ఎ.నాగరాజు, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు అనిల్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు యశ్వంత్ తదితర మండల విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించకుంటే ఏడు చెరువుల నీళ్ళు తాగిస్తాం

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు పూర్తిస్థాయిలో అమలు చేసి పరిష్కరించకుంటే ఏడు చెరువుల నీళ్ళు తాగిస్తామని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ నాయకులు అవగాహన లేని మాటలు మాట్లాడుతున్నారని, మిడిమిడి జ్ఞానంతో హరీష్ రావు పై విమర్శలు చేస్తున్నారని అన్నారు. హరీష్ రావు పై లేనిపోని విమర్శలు చేయడం మానుకోని పని ఎలా చేయాలో చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. హరీష్ రావును విమర్శిస్తే చూస్తు ఊరుకోమని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ తరపున హరీష్ రావు తెలంగాణ ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల విషయంలో మాట్లాడారు తప్పా వ్యక్తిగతంగా ఎవరిని విమర్శించలేదని అన్నారు. గ్రూప్ వన్ కి 1:100 పాటించాలని హరీష్ రావు అడగడం తప్పేముందని అన్నారు. జీవన్ రెడ్డి సీనియర్ నాయకుడు అయినప్పటికి కనీస అవగాహన లేకుండా మాట్లాడడం బాధాకరమని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయంలో జీవన్ రెడ్డి మంత్రి వర్గంలో ఉన్నప్పుడే 1:100 కేటాయించిన విషయం మర్చిపోవద్దని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ లో కూడా ఒకటికి పదిహేను నిష్పత్తి ఉన్నప్పటికి దానిని కూడా 100 కు పెంచారని, తెలంగాణ లో కూడా దానిని అమలు చేస్తే తప్పేముందని అన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి భట్టీ విక్రమార్క కూడా గ్రూప్ వన్ విషయంలో వన్ ఈస్ట్ 100 ఉండాలని అసెంబ్లీ సాక్షిగా మాట్లాడారని అన్నారు. వెంటనే ప్రభుత్వం వన్ ఈస్ట్ 100 ప్రాతిపదకను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గడిచిన ఆరు నెలలో 6 గ్యారంటీల లాభాలు పక్కన పెడితే 6 స్కాములు మాత్రం చేసిందని ఎద్దేవా చేశారు. హుజురాబాద్ నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో గ్యాస్ సబ్సిడీ



రావడం లేదని, దీంతో పాటు 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగం కూడా పూర్తిస్థాయిలో జరగడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రతి విషయాన్ని తెలంగాణ ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తున్నారని, సమయం వచ్చినప్పుడు కర్రు కాల్చి వాత పెడతారని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌ఈఎంఎం, సిహెచ్‌పిల పని తీరు, రక్షణపై వర్క్‌షాప్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని ఎన్‌సిఓఎ క్లబ్‌లో రామగుండం రీజియన్, బెల్లంపల్లి రీజియన్ అధికారులకు మెకానికల్ సౌత్ సెంట్రల్ జోన్ హైదరాబాద్ డిఎంఎస్ సుధీర్ గణపతిరావు హెచ్‌ఈఎంఎం, సిహెచ్‌పిల పని తీరు, రక్షణపై బుధవారం ఒక్క రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆర్జీ 2 జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిడిఎంఎస్ మెకానికల్ దిలీప్ కుమార్, జిఎం రక్షణ కార్పొరేట్ కె.గురవయ్య, జిఎం బెల్లంపల్లి రవి ప్రసాద్, జిఎం శ్రీరాంపూర్ బి.సంజీవ రెడ్డి, ఆర్జీ 1 జిఎం సిహెచ్.శ్రీనివాస్, జిఎం ఆర్జీ 3 ఎన్.సుధాకర్ రావు, జిఎం రక్షణ ఆర్జీ రీజియన్ కెహెచ్‌ఎస్ గుప్తా, జిఎం రక్షణ బిపిఎ రీజియన్ కె.రఘు కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్‌ఈఎంఎం, సిహెచ్‌పిలలో యంత్రాల పని తీరు, వాటిలోని లోటు పాటులు, చేయాల్సిన మార్పులు, ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలు, మానవ తప్పిదాలను తగ్గించడానికి యంత్రాలతో ఏర్పాటు చేయాల్సిన రక్షణ పరికరాలు, రక్షణతో కూడిన తృప్తి సాధించడంలో ఉద్యోగులు తీసుకోవాల్సిన రక్షణ చర్యలు, ఉద్యోగుల రక్షణ సూత్రాలు తప్పనిసరిగా పాటించే విధంగా చూడాలని, పై స్థాయి అధికారులు చేపట్టాల్సిన



క్రమశిక్షణ చర్యలు తదితర అంశాలను చర్చించారు. ఈ సమావేశంలో ఎస్ఓటూజిఎం ఎన్.వెంకటేశ్వర్ రావు, ఏరియా రక్షణ అధికారి బచ్చ రవీందర్, ఏరియా ఇంజనీర్ నరసింహ రావు, ఇతర ఏరియాల నుంచి వచ్చిన ఏరియా రక్షణ అధికారులు, ఏరియా ఇంజనీర్లు, మెకానికల్ ఇంజనీర్లు, మెకానికల్ ఫోర్‌మెన్లు, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల ఆత్మహత్యలపై విచారణ జరపాలి

సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్రంలో వృద్ధులు ఎక్కడ ఆత్మహత్యలకు పాల్పడ్డా వారి మృతి పట్ల విచారణ జరిపించాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.బుధవారం జిల్లా కేంద్రంలో వయోవృద్ధులపై వేధింపుల,నివారణకు అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఆత్మహత్యలు,అభద్రత,నివారణ అన్న అంశంపై తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కేంద్రంలో జిల్లా స్థాయి అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఆత్మహత్యలు బాధకర నిర్ణయం తీసుకొని తమ జీవితానికి ముగింపు కోరుతున్న వారిలో ఎక్కువ మంది వృద్ధులే ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత కాలంలో వారి పోషణను కొందరు కొడుకులు,కోడళ్లు,కూతుళ్లు పట్టించుకోక పోవడం,వయోవృద్ధులైన తల్లిదండ్రులను హింసకు గురిచేయడం,బలవంతంగా వారి ఆస్తులను తమ పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకోవడం వంటి విపరీత దోరణులు కన్పిస్తున్నాయన్నారు.నిరాదరణకు గురైన వయోవృద్ధులు తమ అసోసియేషన్ ఆశ్రయిస్తున్నారని కౌన్సిలింగ్ చేస్తే కొందరు వింటున్నారని,వినని వారికి జిల్లాలో ట్రిబ్యునల్ చైర్మన్‌లు జగిత్యాల,కోరుట్ల,మెట్‌పల్లి డివిజన్ల ఆర్డీవోల వద్దకు వారిని తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు.సిటిజెన్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిస్కరించడానికి బలమైన ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం అత్యవసరమని తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, సంక్షేమ శాఖ మంత్రి సీతక్కల దృష్టికి తీసుకుపోయామన్నారు.వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కౌన్సిలింగ్ అధికారి పిసి హన్మంతరెడ్డి,పెన్షనర్స్ జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్,ఎండి యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొయ్యడ సత్యనారాయణ,సీనియర్ న్యాయవాది పి.సతీష్‌రాజ్,మానాల కిషన్,సింగం గంగాధర్, భూమయ్య, నక్క ఇంద్రయ్య,కండ్లే గంగాధర్,దుబ్బేశం, సయ్యద్ యూసుఫ్, ఎండి ఎక్బాల్, గంగారెడ్డి, కన్నాపురం సుధాకర్, సంజీవరావు, వీరేశం, పబ్బా శివానందం, రాజ్‌మోహన్, లక్ష్మినారాయణ, ఎండి సైఫోద్దిన్, మురళి, జిల్లా, డివిజన్, వివిధ మండలాల సీనియర్ సిటిజెన్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సికిల్ సెల్ అనీమియా నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు

- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సికిల్ సెల్ అనీమియా (రక్తహీనత) నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, డిఎంహెచ్ఓ కార్యాలయంలో వైద్యాధికారులకు, ఎఎన్ఎంలకు, ఆశా కార్యకర్తలకు, గిరిజన సంక్షేమ శాఖ, వైద్యారోగ్య శాఖ సంయుక్తంగా జిల్లా స్థాయి సికిల్ సెల్ వ్యాధి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవంను పురస్కరించుకొని భారత ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆరోగ్య విభాగం, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సమన్వయంతో సికిల్ సెల్ మిషన్ 2047 నాటికి దేశాన్ని సికిల్ సెల్ అనీమియా నుంచి విముక్తి చేయడానికి ఒక మిషన్ ప్రకటించిందని, ఇందులో అవగాహన కల్పించడం, ప్రభావిత గిరిజన ప్రాంతాల్లో 0-40 సంవత్సరాల వయస్సు గల మొత్తం 7 కోట్ల మందికి పరీక్షలు చేయడం కేంద్ర మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి ప్రయత్నాల ద్వారా రోగులకు చికిత్స అందించడం జరుగుతుందని అన్నారు. జిల్లా గిరిజిన అభివృద్ధి అధికారి డి.జనార్ధన్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గల గిరిజన నివాసాలలో గల కుటుంబాలకు జూన్ 20 నుంచి జులై 7 వరకు అవగాహన కల్పించి, పరీక్షలు నిర్వహించాలని వైద్యాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శనిగరం నుంచి కరీంనగర్ వరకు బండి సంజయ్‌కు అపూర్వ స్వాగతం





- కరీంనగర్ గడ్డకు ప్రణమిల్లి ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన బండి
- సెల్యూట్ తెలంగాణ, సెల్యూట్ కరీంనగర్ అంటూ నినదించిన బండి
- కరీంనగర్‌లో బుల్డోజర్లతో బండిపై పూల వర్షం కురిపించిన అభిమానులు

**కరీంనగర్,ప్రభాతవార్త:** కేంద్ర మంత్రి హోదాలో తొలిసారి కరీంనగర్‌లో అడుగుపెట్టిన బండి సంజయ్ కుమార్‌కు కనీవినీ ఎరగని రీతిలో కరీంనగర్ ప్రజలు, బీజేపీ కార్యకర్తలు, నాయకులు అపూర్వ స్వాగతం పలికారు. బుధవారం కరీంనగర్ చేరుకున్న బండి సంజయ్ కుమార్ కరీంనగర్ గడ్డకు ప్రణమిల్లి పాదాభివందనం చేశారు. సెల్యూట్ కరీంనగర్... సెల్యూట్ తెలంగాణ... భారతమాతకీ జై అంటూ తనకు జన్మించిన గడ్డపట్ల ఉన్న ప్రేమను వ్యక్తపరిచారు. కరీంనగర్ ప్రజలపై ఉన్న అభిమానాన్ని... తెలంగాణపట్ల, దేశంపట్ల ఉన్న మమకారాన్ని ఆయన చాటిచెప్పారు. బుధవారం హైదరాబాద్ నుంచి కరీంనగర్‌కు బయలుదేరిన బండి సంజయ్ కుమార్‌కు మార్గమధ్యలోనే పలు చోట్ల ప్రజలు, బీజేపీ కార్యకర్తలు, నాయకులు ఆయనపై పూలవర్షం కురిపించారు. శామీర్ పేట ఓఆర్ఆర్ వద్ద మేడ్చల్ జిల్లా నాయకులు, కార్యకర్తలు బండి సంజయ్‌ను గజమాలతో సత్కరించారు. భారీ ఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు, నాయకులు బండి సంజయ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అక్కడ కార్యకర్తలతో కలిసి అల్పాహారం తీసుకున్న బండి సంజయ్ తన వెంట వచ్చిన వందలాది వాహనాలతో కలిసి కరీంనగర్ బయలుదేరారు. సిద్దిపేట బైపాస్ చౌరస్తా వద్ద బాణాసంచా పేల్చి సిద్దిపేట జిల్లా నాయకత్వం సంజయ్‌కు స్వాగతం పలికారు. అక్కడి నుండి నేరుగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని శనిగరం వద్దకు రాగానే జిల్లా పార్టీ కార్యకర్తలు కనీవినీ ఎరగని రీతిలో బండి సంజయ్‌కు అపూర్వ స్వాగతం పలికారు. బాణాసంచా పేల్చి సంబురాలు చేసుకున్నారు. జై బీజేపీ.. జైజై మోదీ... జైజై బండి సంజయ్ అంటూ కరీంనగర్ కార్యకర్తలు మిన్నంటేలా నినాదాలు చేశారు.

**కర్రసాముతో అభిమానాన్ని చాటుకున్న ఎస్.కుమార్...** మరోవైపు పలువురు నాయకులు, కార్యకర్తలు వివిధ రూపాల్లో, వినూత్న రీతిలో బండి సంజయ్‌కు ఘన స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు. బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ శనిగరంలో బండి సంజయ్ ఎదుట కర్రసాము చేస్తూ వినూత్న స్వాగతం పలికి అందరినీ ఆశ్చర్యపరిచారు. 50 ఏళ్లకు పైబడ్డ ఎస్.కుమార్ అలవోకగా కర్రసాము



చేస్తున్న తీరును చూసి బండి సంజయ్ సహా అక్కడున్న వారంతా ఫిదా అయ్యారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణీ రుద్రమదేవి, ఆమె సోదరుడు రాణా ప్రతాప్ ట్రాక్టర్లపై మోదీ, అమిత్ షా, బండి సంజయ్ కటౌట్లను ప్రభలను ఏర్పాటు చేసి తమదైన రీతిలో స్వాగతం పలికారు. స్థానిక నేతలంతా గజమాలతో సంజయ్‌ను సన్మానించారు. తనకు స్వాగతం పలికేందుకు వచ్చిన కార్యకర్తలు, నాయకులకు అభివాదం చేస్తూ వందలాది వాహనాలతో కరీంనగర్ వద్దకు వచ్చిన బండి సంజయ్‌కు ఎన్టీఆర్ విగ్రహం చౌరస్తా వద్దకు పెద్ద ఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. అక్కడ ఓపెన్ టాప్ వాహనాన్ని ఎక్కిన బండి సంజయ్ అభివాదం చేస్తూ కరీంనగర్ కమాన్ వద్దకు వచ్చారు. అక్కడికి రాగానే ఒక్కసారిగా కిందకు దిగి రహదారి పక్కనే నేలపై (కరీంనగర్ గడ్డ) ప్రణమిల్లారు. తనను గెలిపించిన కరీంనగర్ ప్రజలను, తనకు గుర్తింపునిచ్చిన తెలంగాణ ప్రజలకు సెల్యూట్ కరీంనగర్... సెల్యూట్ తెలంగాణ అంటూ సాష్టాంగ నమస్కారం చేశారు.

**పోలీసులు గౌరవ వందనంతో స్వాగతం ..** కరీంనగర్ కమాన్ చౌరస్తా నుండి గీతాభవన్ చౌరస్తా వద్దకు రాగానే పలువురు ముస్లిం నేతలు బండి సంజయ్‌ను పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు బుల్డోజర్లతో సంజయ్‌పై పూలు కురిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఆర్ అండ్ బి గెస్ట్ వద్దకు విచ్చేసిన బండి సంజయ్‌కు కరీంనగర్ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు పూలమాల అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బండి సంజయ్‌కు పోలీసులు గౌరవ వందనం చేశారు. అక్కడి నుండి నేరుగా చైతన్యపురిలోని మహాశక్తి అమ్మవారి ఆలయానికి విచ్చేసిన బండి సంజయ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ మీడియాతో మాట్లాడుతూ.. తనకు కేంద్ర మంత్రి పదవి కరీంనగర్ ప్రజలు... బీజేపీ కార్యకర్తలు పెట్టిన భిక్షేనని స్మరించుకున్నారు. కరీంనగర్ అభివృద్ధికి, తెలంగాణ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. అధికారాన్ని డబ్బు కోసమో, పదవీ దర్పంం కోసమో వినియోగించబోనని.. మోదీ, అమిత్ షా ఆదేశం మేరకు దేశ రక్షణ, ధర్మ రక్షణ, ప్రజా సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని పేర్కొన్నారు. అనంతరం కొండగట్టుకు బయలుదేరిన బండి సంజయ్‌కు గంగాధర, నమిలికొండ వద్ద బీజేపీ కార్యకర్తలు, నాయకులు భారీగా తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. వారికి అభివాదం చేసిన బండి సంజయ్ నేరుగా కొండగట్టు అంజన్న ఆలయం వద్దకు చేరుకొని పూజలు చేశారు.. భారీగా తరలివచ్చిన బీజేపీ కార్యకర్తలతో కలిసి ఆలయం వద్దకు వచ్చిన సంజయ్‌కు ఆలయ అధికారులు స్వాగతం పలకగా.. వేద పండితుల మంత్రోచ్ఛారణలతో ఆలయంలోకి తోడ్కొని వెళ్లారు. అక్కడి నుండి నల్లగొండకు వెళ్లి బండి సంజయ్ ఇలవేల్పు అయిన లక్ష్మీనర్సింహాస్వామి ఆయలాన్ని దర్శించుకున్నారు. అనంతరం వేములవాడ, రాజన్న సిరిసిల్ల పట్టణంలోని మార్కండేయ దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కొత్త సిలబస్ ప్రకారం బోధన

- అంగన్వాడీ టీచర్లకు శిక్షణ



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ప్రస్తుతం ఉన్న సిలబస్‌ను సరళీకృతం చేసి 3 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలందరికీ అత్యంత నాణ్యతతో పూర్వ ప్రాథమిక విద్యను అంగన్వాడీల్లోనే బోధించేందుకు మహిళా, శిశు సంక్షేమ శాఖ శ్రీకారం చుట్టింది. జాతీయ విద్యా విధానం, జాతీయ పాఠ్య ప్రణాళిక ప్రారంభ దశ, కేంద్ర మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆదేశాలకు అనుగుణంగా ప్రత్యేకమైన సిలబస్‌ను సిద్ధం చేసింది. ఈ సిలబస్ ప్రకారం బోధించేందుకు గాను ఇదివరకే శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు ప్రస్తుతం జిల్లాలోని అందరూ అంగన్వాడీ టీచర్లకు శిక్షణ ఇస్తున్నారు. ఈ తరగతులు బుధవారం నుండి ప్రారంభమయ్యాయి. వచ్చే నెల 4 వరకు శిక్షణ నూతన సిలబస్ ప్రకారం అంగన్వాడీ కేంద్రాల్లో బోధించేందుకు గాను అంగన్వాడీ టీచర్లకు శిక్షణ తరగతులు బుధవారం నుండి ప్రారంభించామని జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి తెలిపారు. కరీంనగర్ అర్బన్, కరీంనగర్ రూరల్ ప్రాజెక్టుల పరిధిలో బుధవారం నిర్వహించిన ఈ శిక్షణ తరగతులకు హాజరై మాట్లాడారు. జిల్లాలో 723 మంది అంగన్వాడీ టీచర్లకు నూతన సిలబస్ ప్రకారం శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం వచ్చే నెల 4 వరకు కొనసాగుతుందని అన్నారు. జాతీయ విద్యావిధానం ప్రకారం 6 సంవత్సరాల లోపు పిల్లలంతా పూర్వ ప్రాథమిక విద్యకు మాత్రమే పరిమితం కావాలని అన్నారు. ఆటపాటల ద్వారా ప్రత్యేక సిలబస్‌తో అంగన్వాడీ కేంద్రాల్లో బోధన ఉంటుందని, 3 నుండి ఆరేళ్ల లోపు పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని సూచించారు. 3 నుండి 6 సంవత్సరాల పిల్లల అవసరాలకు తగినట్లుగా ప్రియదర్శిని పూర్వ ప్రాథమిక విద్యా పాఠ్యప్రణాళికను ప్రభుత్వం రూపొందించిందని తెలిపారు. ఈ ప్రణాళికలో 9 అంశాలను 43 వారాల పాటు బోధించేలా తయారు చేశారని తెలిపారు. పూర్వ ప్రాథమిక విద్యాదీపిక అప మరో పుస్తకం అంగన్వాడీ టీచర్లకు సహాయకారిగా ఉంటుందని అన్నారు. పూర్వ ప్రాథమిక విద్యారంగంలో పని చేస్తున్న వివిధ సంస్థల సహకారంతో పాఠ్యాంశాలు, మెటీరియల్ ఖరారు చేశారని తెలిపారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో కార్యక్రమ ప్రణాళిక కచ్చితంగా అమలు జరిగేలా చూడాలని, పిల్లల్లో అభివృద్ధి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. ఆదర్శవంతమైన పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా అంగన్వాడీ మార్చడమే మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ లక్ష్యమని తెలిపారు. డీఆర్డీఓ శ్రీధర్, డీపీఎం ప్రవీణ్, సీడీపీఓ సబిత తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సేవలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని బుధవారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రికి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ గౌతమి, కిమ్యా నాయక్, ఆలయ ఈవో రామకృష్ణ పుష్పగుచ్ఛం అందించి, ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలీసులచే గౌరవ వందనం స్వీకరించారు. ఆలయంలోకి చేరుకున్న మంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకొని, గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం స్వామివారి కల్యాణ మండపంలో అర్చకులు ఆశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు స్వామివారి వారి శేష వస్త్రం కప్పి, తీర్థ ప్రసాదాలు, చిత్ర పటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలున్నారు.





## పీజీఈసెట్‌లో శాతవాహన యూనివర్సిటీ ఫార్మసీ విద్యార్థులకు అత్యుత్తమ ర్యాంకులు



**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** ఎం ఫార్మసీ ప్రవేశాల కోసం రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పీజీఈసెట్-2024 ఎంట్రన్స్ పరీక్ష ఫలితాల్లో, కరీంనగర్ శాతవాహన యునివర్సిటీకి చెందిన ఫార్మసీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.శ్రీశైలం ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. హైదరాబాద్‌లోని జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం నిర్వహించిన ఈ పరీక్షలో జి.నందిని 6, ఎం.సాయికిరణ్ 26, ఏ.రమ్య 29, జి.ప్రత్యూష 46, కె.శివాని 54, బి.పల్లవి 63, వై.స్నేహ 67, ఎం.ప్రవళిక 75, బి.హరీష్ 108, పి.సౌమ్య 128, పి.సాయి పూజిత 148, ఏ.లోకేశ్ 165, జి.స్రవంతి 174, ఎస్.జగదీష్ 183, ఎం.భానుమతి 191, డి.మేఘన 208, ఎం.హరిణి 228, కె.శివరాములు 231, ఎల్.ప్రణతి 272, ఎం.సంధ్యారాణి 284, ఎన్.ఆదిత్య 328 ర్యాంకులు సాధించినట్లు ఆయన వెల్లడించారు. ఈ పరీక్ష ద్వారా అభ్యర్థులకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలు అనుబంధ కళాశాలలో ఎం.ఫార్మసీలో ప్రవేశం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన యునివర్సిటీ ఫార్మసీ విద్యార్థులను ఇంచార్జి వైస్ ఛాన్సలర్ సురేంద్ర మోహన్, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.వరప్రసాద్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ వై.కిషోర్, అధ్యాపకులు అభినందించారు.

# డ్రగ్స్ పై ఉక్కుపాదం క్షమించే ప్రసక్తే లేదు

## హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ




*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:*

డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతున్నామని, ఎవరిని ఉపేక్షించేది లేదని హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ అన్నారు. హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం హుజురాబాద్ పోలీస్ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏసిపి శ్రీనివాస్ జీ హజరై మాట్లాడుతూ.... ప్రొఫెషనల్ కాలేజీస్ వృత్తి విద్యా కళాశాలలో ప్రతి విద్యార్థి కూడా ఉన్నత ఆశయాలు, ఉన్నత లక్ష్యాలు సత్ప్రవర్తనతో చేరుతాడని, తమ బంగారు భవిష్యత్తు మీద ఎన్నో ఆశలు పెట్టుకుంటాడని, ఎన్నో కలలు కని కళాశాలలో విద్యను పూర్తి చేసి సమాజంలో ఉన్నత పౌరులుగా ఎదుగుతారని అన్నారు. కానీ కొంత మంది పిల్లలు చెడు స్నేహం వలన చెడు అలవాట్లకు బానిసలు అవుతారని, ఈ అలవాట్ల వలన వారు తమ మనసుపై నియంత్రణ కోల్పోతారని, ఆరోగ్యం పాడవుతుందని, ఆర్థికంగా ఎంతో బలహీనతకు లోనవుతారని అన్నారు. ఒక విద్యార్థి కళాశాలలో తమ స్నేహితులను ఎంచుకునేటప్పుడు జాగ్రత్త వహించి మంచి స్నేహితులను ఎంచుకోవాలని, పొరపాట్లు చేయవద్దని అన్నారు. మొదటిసారి మత్తు మందులు, మత్తు పానీయాలు స్నేహితుల వలన అలవాటు అవుతాయని, వారు ఎంత బలవంతం పెట్టిన తీసుకోకుండా ఉంటే మంచిదని, వాటిని తీరస్కరిస్తే మీ స్నేహితులు మిమ్మల్నీ మరోసారి అడగరని తెలిపారు. మత్తు పానీయాలకు అలవాటు పడితే తల్లిదండ్రులు ఇచ్చే పాకెట్ మనీ సరిపోక డబ్బుకోసం మరికొన్ని చెడు అలవాట్లు నేర్చుకుంటారని అన్నారు. ఉదాహరణకు చైన్స్ నేచర్లందరూ ద్విచక్ర వాహనం కలిగిన టీనేజర్లే అని, దొంగతనం వలన డబ్బులు సంపాదిస్తారని, విలాసవంతమైన జీవితం గడుపుతారని అన్నారు. ఒకసారి పోలీసులకు పట్టుబడితే తల్లిదండ్రులు ఎంతో బాధపడతారని, వారి ఆశలు గల్లంతు అవుతాయని అన్నారు. ఇంజనీరింగ్, మెడిసిన్ మొదలగు ప్రొఫెషనల్ కోర్సు విద్యార్థులు ఈ చెడు అలవాట్లకు తొందరగా బానిస అవుతారని, విద్యార్థులు హస్టల్ లో ఉండటం వలన తల్లిదండ్రులు విద్యార్థుల మీద నిఘా కోల్పోయి విద్యార్థులు చెప్పింది నమ్ముతారని అన్నారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా మత్తు పానీయాలు దొరికాయని, కేవలం గంజాయి ఒకటి అందుబాటులో ఉంటుందని వివరించారు. విద్యార్థి మత్తు పానీయాలకు బానిస అయితే అతనికి కోర్టు ప్రకారం శిక్ష విధించి ఆ తర్వాత అతను మత్తు పానీయాలు మానేసే విధంగా అతనికి తగిన సహాయ సహకారాలు పోలీస్ శాఖ అందిస్తుందని, వారికి ప్రవర్తన మంచిగా ఉంటే ఉద్యోగం కూడా ఇప్పిస్తామని అన్నారు. ప్రారంభ దశలో మనం గుర్తించిన అతనిని అతి సులభంగా చెడు అలవాట్లు నుంచి దూరం చేయవచ్చునని అన్నారు. ఎక్కువగా డ్రగ్స్ కు బానిసైతే మనసు తమ ఆధీనం లేక పశు ప్రవర్తన చేయడం వలన జరుగుతాయని, సమాజంలో జరిగే భయంకరమైన సంఘటనలు డ్రగ్ సేవించే వారే నిందితులుగా ఉంటారని ఏసిపి శ్రీనివాస్ జీ విద్యార్థులను హెచ్చరించారు. హుజురాబాద్ సిఐ రమేష్ మాట్లాడుతూ.... మత్తు పానీయాలు కలిగి ఉన్న కూడా మత్తు పానీయాలు సేవించాలని ఇతరులను బలవంతం పెట్టిన ఇండియన్ పీనల్ కోడ్ ప్రకారం శిక్షార్హుడనే అని, మూడు నెలల వరకు బెయిల్ కూడా రాదని, సంవత్సరం వరకు పోలీస్ స్టేషన్లు తిరగవలసి వస్తుందని, ఉద్యోగం వచ్చినప్పుడు పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికేట్ తీసుకోవడం అసాధ్యమని అన్నారు. మంచి విద్యార్థులతో స్నేహం చేయడం వలన మంచి జరుగుతుందని అన్నారు. సభలో విద్యార్థులతో డ్రగ్స్ తీసుకోమనే ప్రమాణాన్ని చేయించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఈశ్వరయ్య మాట్లాడుతూ... ఒక విద్యార్థి జీవితాన్ని తమ స్నేహితులు మాత్రమే నిర్ధారించగలరని, నిర్ణయించగలరని, మంచి స్నేహం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో కళాశాల డీన్ ఆఫ్ స్టూడెంట్స్ ఆఫైర్స్, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ యోగేష్ పుండలిక్, మెకానికల్ ఇంజనీరింగ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. రాజేంద్ర ప్రసాద్, హుజురాబాద్ సిఐ బొల్లం రమేష్, హుజురాబాద్ రూరల్ సిఐ పి. వెంకట్, జమ్మికుంట సిఐ వి. రవి, ఎస్ఐలు లక్ష్మారెడ్డి, తిరుపతి, ఆరోగ్యం, కళాశాల యాంటి డ్రగ్స్ కమిటి సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ బకాయిలు వెంటనే విడుదల చేసి ప్రభుత్వం విద్యార్థులకు అండగా ఉండాలని, రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజుల దోపిడి అరికట్టుటకు ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని, నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై, పేపర్ లీకేజీ లపై సుప్రీం కోర్టు జడ్జితో విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నీట్ విషయంలో ప్రధాని మోడీ ఇంతవరకు స్పందించలేదని, కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి నీట్ విద్యార్థులకు జరిగిన అన్యాయం పై మాట్లాడకపోవడం సరికాదని, నీట్ పరీక్ష మళ్ళీ నిర్వహించేలా కేంద్రం పై ఒత్తిడి తేవాలని, లేని పక్షంలో వారిని రాష్ట్రంలో ఎక్కడికక్కడ అడ్డుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గత మూడు సంవత్సరాలుగా స్కాలర్ షిప్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని, అప్పటి కేసీఆర్ ప్రభుత్వం ఫీజుల విడుదల విషయంలో పూర్తిగా విఫలం అయ్యారని, దీంతో సర్టిఫికేట్ల కోసం వెళితే ఫీజ్ కడితేనే ఇస్తామని అనడంతో తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల దోపిడి విచ్చలవిడిగా కొనసాగుతుందని, వాటిని అరికట్టాలని, అలాగే సంక్షేమ హస్టళ్ళలో మౌళిక వసతులు కల్పించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామరావు వెంకటేష్, జిల్లా కోశాధికారి ఆలువాల విష్ణు, నాయకులు అనిల్ కుమార్, తౌకీర్, అనిల్ రెడ్డి, సాయి, వంశీ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పైపు లైనుల పునరుద్ధరణకు మోక్షం లేదా

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ నుండి కన్నూరు గ్రామానికి మిషన్ భగీరథ ద్వారా వెళ్తున్న తాగు నీటి సౌకర్యానికి సంబంధించిన పైపు లైన్ ద్వారా నీరు లీకేజ్ తో వృధా అవుతుంది. దీని ద్వారా పంట పొలాల యజమానులు, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తాగునీటి కొరకు ఏర్పాటు చేసిన పైపు లైనును సిబ్బంది సక్రమంగా ఉండేటట్లు చూసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తూ రైతుల్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మిషన్ భగీరథ అధికారులకు అనేక సార్లు విన్నవించినా నిమ్మకు నీరెత్తినట్లు నడుచుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైపు లైనుల లింకుల లీకేజీలని పునరుద్ధరించాలని రైతులు కోరుతున్నారు. అంతేకాక పొలాల్లో పంటలకు వేసిన రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందులు కలుషితమై నీరు పైపులలోకి వెళ్ళడం వలన ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా వీలైనంతా తొందరగా పనులు చేయకపోతే అధికారులని నిర్బంధం చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# హుజూరాబాద్ వార్త

## సాహితి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలకలు పంపిణీ

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



సాహితి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో గల గార్డియన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఫౌండేషన్ చైర్మన్ రాముల కుమార్ ఆధ్వర్యంలో పలకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాహితి ఫౌండేషన్ చైర్మన్ రాముల కుమార్ మాట్లాడుతూ... విద్యార్థులకు తక్కువ ఫీజులో నాణ్యమైన విద్యను అందించడానికి పాఠశాలను నిర్వహించడం జరుగుతుందని, ఆర్థిక సంపాదన మా లక్ష్యం కాదని, ప్రజలకు సేవ చేయడమే మా ఉద్దేశ్యమని, దీనిలో భాగంగానే బుధవారం మొదటగా హజరైనా 50 మంది విద్యార్థులకు పలకలు పంపిణీ చేశామని, సంవత్సరంలో ప్రతి సందర్భాన్ని బట్టి పిల్లలకు సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. జమ్మికుంట పరిసర ప్రాంతాలలోని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోని నాణ్యమైన విద్యను పొందాలని, తల్లిదండ్రులు హంగులు, ఆర్భాటాలకు వెళ్ళి ఆర్థికంగా నష్టపోవద్దని తెలిపారు. మా ఫౌండేషన్ కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ మహమ్మద్ అంకూస్, తల్లిదండ్రులు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

*కమలాపూర్, ప్రభాత వార్త:*



కమలాపూర్ మండల కేంద్రంలో భావి భారత ప్రధాని, ఎంపి రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని ఘనంగా కమలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ లో కేక్ కట్ చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వం కాంగ్రెస్ పార్టీకి శ్రీరామరక్ష అని, ఆయన నాయకత్వంలోనే ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి తన ప్రతిభను చూపిందని అన్నారు. బిజెపి పార్టీకి చెమటలు పట్టించిన నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి రాహుల్ గాంధీ కృషి మరవరానిదని అభిప్రాయపడ్డాడు. దేశం కోసం ప్రాణాలను పణంగా పెట్టి కుటుంబం నుండి వచ్చిన నాయకుడు రాహుల్ గాంధీ అని, రానున్న రోజుల్లో ఆయన మరిన్ని పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలస్వామి రమేష్ గౌడ్, దేశిని ఐలయ్య గౌడ్, పోడేటి బిక్షపతి, సురేష్, పుత్తూరు ఇంద్రసేన, కృష్ణ, శివ కృష్ణ, కుమ్మరి ప్రశాంత్, రత్నం, రాజిరెడ్డి, సుభాష్, అనిల్, తిరుపతి, శ్రీనివాస్, మొగిళి, కుమార్ స్వామి తదితర నాయకులు పాల్గొన్నారు.

# బొగ్గు బ్లాకుల వేలాన్ని ఆపివేయాలి - సింగరేణి మనుగడను కాపాడాలి

ఆ మూడు జాతీయ సంఘాల వైఖరి స్పష్టం చేయాలి

అవసరమైతే జెఎసి ఏర్పాటు చేయాలి

విలేకరులతో సమావేశంలో టిబిజికెఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి




గోదావరిఖని, ప్రభాతవార్త.

కేంద్ర ప్రభుత్వం సింగరేణి కాలరీస్ సంస్థకు చెందిన బొగ్గు బ్లాకులను బహిరంగ వేలం వేసే ప్రక్రియ శాశ్వతంగా రద్దు చేయాలని టిబిజికెఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. ఆయన బుధవారం నాడు గోదావరిఖనిలోని టిబిజికెఎస్ కేంద్ర కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బొగ్గు బ్లాకుల వేలం విషయంలో కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా వేలం వేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఇటీవల చేసిన ప్రకటన స్పష్టం చేస్తుందని ఆయన తెలిపారు. ఈ సమయంలో కార్మిక సంఘాలు ఐక్యతతో కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలని ఆయన అన్నారు. ఐదు జాతీయ కార్మిక సంఘాలలో గుర్తింపు యూనియన్‌గా గెలిచిన ఎఐటియుసి, ప్రాతినిధ్య సంఘంగా గెలుపొందిన ఐఎన్‌టియుసితోపాటు బిఎంఎస్ సంఘం కూడా వారి విధానాలను స్పష్టం చేయాలని ఆయన అన్నారు. సింగరేణిలో బాధ్యతలు గల కార్మిక సంఘాలుగా కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలం అనే ప్రకటన వెలువడిన దరిమిలా వారి స్పందన కనిపించకపోవడంతో గెలుపొందిన కార్మిక సంఘాల వైఖరి తెలియజేయాలని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలం విషయంలో మరోసారి పునరాలోచించాలని ఈ మేరకు టిబిజికెఎస్ యూనియన్ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిని కలిసి ఒక వినతి పత్రం అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో టిబిజికెఎస్ నాయకులు నూనె కొమురయ్య, మాదాసి రామమూర్తి, వడ్డెపల్లి శంకర్, కేతిరి సురేందర్ రెడ్డి, పెంటం లక్ష్మణ్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# రెండు సార్లు ప్రధాని పదవీకి అవకాశం వచ్చిన వద్దన్న నాయకుడు రాహుల్ గాంధీ

యైటింక్లయిన్‌కాలనీలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

రెండు సార్లు ప్రధాని పదవీకి అవకాశం వచ్చిన వద్దన్న నాయకుడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ సాగంటి శంకర్, కొండగట్టు దేవస్థాన మాజీ డైరెక్టర్ జక్కుల దామోదర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. అనంతరం వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ద్వారా దేశం మొత్తం పర్యటించి, ప్రజా సమస్యలను ఎలుసుకొని, వాటిని పార్లమెంట్‌లో ప్రస్తావిస్తూ పాలకులకు కళ్ళ తెరిపించి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన వ్యక్తని అన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే ఈ దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు. రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ తప్పక ప్రధాని అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదగిరి తిరుపతి, అనుమ రాములు, మార్క రాజు, దేవనపల్లి చక్రపాణి, తిరుపతి రెడ్డి, సారయ్య నాయక్, మోతుక్కు అవినాష్, ఓదెలు, అప్సర్, రాకేష్ కుమార్,అ జయ్, సురేష్, గోపి తదితరులున్నారు.

# నిందితునికి న్యాయ పరంగా సహాయం అందించలేం

బార్ అసోసియేషన్ తీర్మానం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి మమతా రైస్ మిల్లులో ఇటీవల మైనర్ బాలికపై జరిగిన అత్యాచారం, హత్య ఘటనలో నిందితుడైన బీహార్‌కు చెందిన వినోద్‌కు న్యాయపరంగా కోర్టులో ఎలాంటి సహాయాలు అందించలేమని, న్యాయవాదులు ఎవరూ నిందితుని తరుపున వకాలత్ వాధించలేమని సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు ఆధ్వర్యంలో తీర్మానం చేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులకు జీతాలు చెల్లించండి



సుల్తానాబాద్, ప్రభాతవార్త.

సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న కార్మికులకు గత ఏడు నెలలుగా వేతనాలు ఇవ్వకుండా కాంట్రాక్టర్ పూర్తి నిర్లక్ష్యం చేస్తున్నాడని, ప్రభుత్వ గెజిట్ జీవో ప్రకారం 15వేల 500 వేతనం ఇవ్వాల్సి ఉండగా, కేవలం 10వేల 500 రూపాయలు మాత్రమే చెల్లిస్తూ చేతులు దులుపుకుంటున్నారని, వెంటనే వారికి జీతాలు మంజూరు చేయాలని కార్మిక నాయకుడు సునీల్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాధా, రమేష్, రాకేష్, అనిల్, రమ్యశ్రీ, సునీత, నాగమణి, సాహిత్య, హేమ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



సుల్తానాబాద్, ప్రభాతవార్త.

ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మినుపాల ప్రకాష్‌రావు, సాయిరి మహేందర్, గాజుల రాజమల్లు, ధన్నాయక్ దామోదర్ రావు, శ్రీగిరి శ్రీనివాస్, చిలుక సతీష్, ముస్త్యాల రవీందర్, రాజలింగం, రఫీక్, తిరుపతి, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన 42 ట్రాక్టర్ల లోడ్ల ఇసుక గుర్తింపు



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

గోదావరిఖనిలోని ఓసిపి 1 వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన 42 ట్రాక్టర్ లోడ్ల ఇసుకను గుర్తించడం జరిగిందని గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. వెంటనే ఈ విషయం రెవెన్యూ అధికారులకు తెలుపగా, అక్కడికి వచ్చిన ఇసుకన స్వాధీనం చేసుకొని తరలించారు. ఎవరైనా నూతన గృహం నిర్మించుకునే వారు ప్రభుత్వం సరఫరా చేసే ఇసుక పాలసీ నందు బుక్ చేసుకొని తెప్పించుకోవాలని, గోదావరిఖని వన్‌టౌన్ పరిధిలో ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసిన ట్రాక్టర్లను లేదా లారీలను సీజ్ చేసి, డ్రైవర్ల మీద వాహనాల యాజమానుల మీద క్రిమినల్ కేసులు నమోదు చేసి, వాహనాలను జప్తు చేసి కోర్టులో డిపాజిట్ చేయం జరుగుతుందని హెచ్చరించారు.

# రాహుల్ రానున్న రోజుల్లో భారత ప్రజాస్వామానికి దిక్సూచిగా నిలుస్తారు

- ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్



గోదావరిఖని, ప్రభాతవార్త.

కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ దేశంలో యువతకు ఆదర్శమని, రానున్న రోజుల్లో భాతర ప్రజాస్వామ్యానికి దిక్సూచిగా ఆయన నిలుస్తారని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు. గోదావరిఖనిలోని జనక్ భవన్‌లో ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో బిజెపికి అడ్డుకట్ట వేసి, బడుగు, బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా రాహుల్ గాంధీ నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ వంగ లక్ష్మిపతి గౌడ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, ఆర్జీ 1 వైస్ ప్రెసిడెంట్ కె.సదానందం, మల్లికార్జున్, రవి కుమార్, ఆంజనేయులు, సత్తిరెడ్డి, తిరుపతి, సతీష్ గౌడ్, నగేష్ తదితరులున్నారు.

# నియమకానికై దరఖాస్తుల స్వీకరణ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీలోని సింగరేణి ఉన్నత పాఠశాల సెక్టార్ 3లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను తాత్కలిక ప్రాతిపదికన బోధన, బోధనేతర సిబ్బంది నియమాకానికి పాఠశాల యాజమాన్యం దరఖాస్తులను ఆహ్వానిస్తుందని పాఠశాల కరస్పాడెంట్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీల వివరాలు జీవ శాస్త్రం 1 ఇంగ్లీష్ మీడియం, సోషల్ స్టడీస్ 1 ఇంగ్లీష్ మీడియం బోధించడానికి గాను టీచింగ్ స్టాఫ్, అలాగే జూనియర్ అసిస్టెంట్ 2, అటెండర్ 1 పోస్టులకు, అర్హత, అనుభవం కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు వారు తలెఇపారు. దరఖాస్తు చివరి తేదీ ఈ నెల 24 సోమవారం లోగా పూర్తి వివరాలతో పాఠశాలలో సంప్రదించాలని తెలిపారు.

# ప్రణవ్ కు దళిత బంధు పై విజ్ఞప్తి

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రానికి బుధవారం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలకు హజరైనా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ కు వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన 10 మంది దళిత బంధు లబ్ధిదారులు గ్రామ మాజీ సర్పంచ్ పంజాల అనుష సతీష్ ఆధ్వర్యంలో పూర్తి యూనిట్ లు ఇప్పించాలని విజ్ఞప్తి చేయగా గత రెండు నెలల క్రితమే సిఎం దృష్టికి తీసుకెళ్ళాలని, మరోసారి తీసుకెళ్ళి అందరికి పూర్తి యూనిట్ లు మంజూరి కి కృషి చేస్తానని వివరించారు.

## వశిష్ట పాఠశాలకు కొమ్ముకాస్తున్న ఎంఈవో, డిఈవో లను సస్పెండ్ చేయాలి

-- వశిష్ట పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్

ఓదెల, ప్రభాత వార్త:




పోత్కపల్లిలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వశిష్ట పాఠశాలకు అడ్డదారిలో పర్మిషన్స్ ఇచ్చిన డిఈవో, ఎంఈవో లను సస్పెండ్ చేసి వశిష్ట యాజమాన్యం పై తగు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటి డిమాండ్ చేశారు. ఓదెలలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ల సందీప్, జిల్లాల ప్రశాంత్ లు మాట్లాడుతూ.... ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలోని వశిష్ట పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా గ్రామ పంచాయతీ పర్మిషన్ తీసుకోకుండా అడ్డదారిలో కట్టినటువంటి భవనంలోకి ఎలాంటి షిఫ్టింగ్ పర్మిషన్ లేకుండా మార్చి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ప్రభుత్వాన్ని మోసం చేశారని అన్నారు. అదే విధంగా అట్టి వశిష్ట పాఠశాల పేరు మీద కరెంటు తీసుకోకుండా పక్క ఇంట్లో నుండి దొంగ దారిలో విద్యుత్ లైన్ తీసుకోని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని అన్నారు. అదే విధంగా డిఈవో, ఎంఈవో లు ఎలాంటి ఎంక్వైరీ లేకుండా వశిష్ట యాజమాన్యంతో కుమ్మక్కై అడ్డదారిలో పర్మిషన్ ఇచ్చి ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న డిఈవో, ఎంఈవో లను సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అదే విధంగా వశిష్ట పాఠశాల గుర్తింపు రద్దు చేసి యాజమాన్యం పై తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు చేపడుతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సిద్ధార్ధ, నవీన్, రామ్‌చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలి

కేతేపల్లి, జూన్ 19, ప్రభాతవార్త:



సోమవారం నుండి ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం గ్రీవెన్స్ సెల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయం కేతేపల్లిలో ఉదయం 10.30ని.ల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మండల ప్రత్యేక అధికారి నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో అందరు మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొని అర్జీలు స్వీకరించి రశీదు కూడా ఇవ్వబడును. ఇట్టి దరఖాస్తు 15 రోజులలో పరిష్కరించబడును. ఇట్టి ప్రజావాణి నిర్వహణ కొరకు మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎస్ఓ, తహశీల్దార్, ఎంపిడివో, ఎంపివో, ఏఈ, ట్రాన్స్‌కో, ఏపిఎం, ఈసి, పిఎస్, ఎఫ్ఏస్ పాల్గొన్నారు. సమావేశం తరువాత కేతేపల్లి గ్రామ పరిధిలో ఉన్న విత్తన దుకాణాలను తనిఖీ చేసి ప్రస్తుత వానకాలానికి సంబంధించిన పత్తి అమ్మకాల వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలని మండల ప్రత్యేక అధికారి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో, ఏఓ పాల్గొన్నారు.

## నేడు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

చిట్యాల, జూన్ 19, ప్రభాతవార్త :

జాతీయ నులిపురుగుల దినోత్సవం నేడు నిర్వహిస్తున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ అజార్ అహ్మద్ తెలిపారు. ఒకటి నుండి 19 సంవత్సరాల పిల్లలకు అల్బెండజోల్ మందులను అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఎన్ఎమ్ఎమ్ఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులు

చొప్పదండి ప్రభాతవార్త:




మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఎన్ఎమ్ఎమ్ఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కోల రమేష్ తెలిపారు. ఈ విద్యార్థులకు 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు 48000వేల రూపాయల ఉపకార వేతనం లభిస్తుందని తెలిపారు. ఈ మేరకు సాయి, స్నేహిత్, గౌతమ్, స్ఫూర్తి, కీర్తన, విద్యార్థులు ఈ ఉపకార వేతనానికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం సన్మానించారు.

## బడి బాటలో విద్యార్థులకు క్రీడా పోటీలు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బడిబాటలో బాగంగా విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థులకు 200 మీటర్లు, 400 మీటర్ల పరుగు పందేంను పాఠశాల ఫిజికల్‌డైరెక్టర్ కృష్ణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బడిబాటలో భాగంగా చొప్పదండి బాలుర పాఠశాలను సందర్శించిన శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఎస్‌జిఎఫ్ జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ కనబర్చిన పి. శ్రీహరి, బి. వైష్ణవిలను అయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గుర్రం నీరజ భూంరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్లు తీసేసిన వ్యక్తి పై చట్టపరమైన చర్య తీసుకోవాలి

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో సొప్పరి తిరుపతి అనే వ్యక్తి తన భూమిలో ఉన్న 80 చెట్లు కల్లు తీసేవి అర్ధరాత్రి ఎవరు లేని టైంలో కొందరు వ్యక్తులతో కలిసి వచ్చి అనుమతి లేకుండా తీసివేసి గీతా కార్మికుల పొట్టమీద కొట్టారని విలాసాగర్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు సిరిసేటి ఓదెల గౌడ్ అన్నారు. బుధవారం ఆయన తాటివనంను పరిశీలించి మాట్లాడుతూ... ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడి గీతా కార్మికుల పొట్ట కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. గీత కార్మికుడి కుటుంబం నిత్యం తాటి చెట్లు ఎక్కి కుటుంబాన్ని పోషించేకునే పరిస్థితి ఉన్నటువంటి తరుణంలో ఇలాంటి వ్యక్తి తాటి చెట్లను నరకడం వలన ఉపాధీ కోల్పోయి గౌడన్నలు రోడ్డుపై పడే పరిస్థితి ఏర్పడుతుంది. ఇతని పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆబ్కారి అధికారులకు, ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు సిరిసేటి ఓదెలు గౌడ్, ఉపాధ్యక్షులు ముంజాల చంద్రయ్య గౌడ్, ముంజాల సదయ్య గౌడ్, ముంజాల శ్రీనివాస్ గౌడ్, గోపగోని రాజయ్య గౌడ్, ముంజాల రవి గౌడ్, గీతా కార్మికులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



ఏఐసిసి మాజీ అద్యక్షులు పార్లమెంట్ సభ్యులు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, మండల కాంగ్రెస్ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్‌టిఆర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గుర్రం నీరజ భూంరెడ్డి, కౌన్సిలర్లు పెరుమాండ్ల మానస గంగయ్యగౌడ్, కాంగ్రెస్ జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి కొత్తూరి మహేష్, పట్టణ మహిళా అద్యక్షురాలు గుంటి స్వరూప, బిసిసెల్ ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్‌గౌడ్, జిల్లా ఎస్‌సి సెల్ ఉపాధ్యాక్షులు కడారి శంకర్, నాయకులు సంబోజి సునిల్, అనుమండ్ల రాజశేఖర్, మునిగాల చందుగౌడ్, మునిగాల సుధాకర్‌గౌడ్, బొడిగె తిరుపతి గౌడ్, గోస్కుల కొమురయ్య, నిజానపురం చందు, నిట్టు వేణు, నూనేశేఖర్, దూస కైలాసం, ఆకుల సురేష్, సత్తు శ్రీనివాస్, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో పాఠ్యపుస్తకాల పంపిణి

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరం ప్రవేశం పొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ ఎ. శరత్‌బాబు పాఠ్యపుస్తకాలను పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను విద్యార్థులు వినియోగించెకోవాలని కోరారు. కళాశాలలో ఎంపిసి, బైపిసి, సిఇసి, హెచ్ఇసి, తెలుగు, ఇంగ్లీష్ మాద్యమాలలో బోధన ఉందని తెలిపారు.చొప్పదండి తో పాటు పరిసర ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపన్యాసకులు ఐలయ్య, పలువురు ఉపన్యాసకులు పాల్గొన్నారు.

## రెడ్డి భవన్ కోసం స్థలం అందజేత

చిట్యాల, జూన్ 19, ప్రభాతవార్త :

చిట్యాల మున్సిపాలిటీలో రెడ్డి సంక్షేమ సంఘం భవన్ నిర్మాణానికి గాను 202 గజాల ప్లాటును రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు బొబ్బలి శివశంకర్ రెడ్డి శ్వేత దంపతులు అందజేశారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో ఎంఎన్ రెడ్డి కాలనీలో గల 202 చదరపు గజాల స్థలాన్ని రెడ్డి భవన్ నిర్మాణానికి గాను బుధవారం నల్లగొండలోని రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రెడ్డి సంక్షేమ సంఘం పెద్దలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రతినిధులు బొబ్బలి పాండు రెడ్డి, కోమటిరెడ్డి రాంరెడ్డి, పాటి మాధవరెడ్డి, వరకాంతం శ్రీనివాస్‌రెడ్డి, వరకాంతం నరేందర్‌రెడ్డి, జగిని బిక్షంరెడ్డి, కాకులారపు బొరారెడ్డి, ఏనుగు సుధాకర్‌రెడ్డి, కోమటిరెడ్డి అమరేందర్‌రెడ్డి, కందాటి కృష్ణారెడ్డి, గంట శ్రీనివాస్‌రెడ్డి, ఉట్కూరి కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో మెగా ఉచిత వైద్య శిబిరం

- ప్రారంభించిన ఆలయ ఈవో రామకృష్ణ

**వేములవాడ, ప్రభాతవార్త.**
ఆలయ ఉద్యోగుల సౌకర్యార్థం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో కరీంనగర్ ఫార్చ్యూన్ మెడికేర్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఆలయంలోని ఓపెన్ స్లాబ్‌లో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆలయ ఈవో రామృకష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయయ ఉద్యోగులు మెడికల్ క్యాంప్‌లో పాల్గొని ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెంట ఆలయ ఏఈవోలు, పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న రాహుల్ గాంధీ

### వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**వేములవాడ, ప్రభాతవార్త.**
దేశంలోని పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ పాటుపడుతున్నారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని రాజన్న ఆలయం ముందు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై కేక్ కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఒక వైపు మతం, ప్రాంతం, భాషా ప్రయుక్త రాష్ట్రాల పేరిట విడదీయాలని చూస్తున్న బిజెపిని దేశంలో నిలువరించడానికి పోరాటం చేస్తున్న యోధుడు రాహుల్ గాంధీ అని అన్నారు. గతంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి ప్రధాన మంత్రి అవకాశం ఇచ్చిన చేపట్టలేదని అన్నారు. దేశంలో అనేక సంస్కరణలు తీసుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కేంద్రంలో మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని, రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధాని అవ్వాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్, సాగరం వెంకటస్వామి, కౌన్సిలర్ ఇప్పపుల అజయ్, నాయకులు సంఘ స్వామి యాదవ్, చిలుక రమేష్, పాత సత్యలక్ష్మి, కనికరపు రాకేష్, నూగురి లక్ష్మి, గూడూరి మధు, అన్నారం శ్రీనివాస్, నాగుల రాము, అరుణ్ తేజచారి, పుల్కం రాజు, తోట లహరి, వస్త్రాది కృష్ణ, ధూమ్ మధు, రంగు వెంకటేష్, నాగుల విష్ణు, నాగుల మహేష్, దాడి మల్లేశం, సాబీర్, అంబాటి చందు, కోయల్‌కార్ మస్తాన్, కోలాకాని రాజు, అక్కనపల్లి నరేష్, లత, రేణుక, నేరెళ్ల శ్రీధర్, రాజు, రాజేశం, దూలం భూమేష్, దుర్గం పరశురాం, మర్రిపల్లి రాజు, నాగరాజు, రమేష్, పబ్బ శ్రీనాథ్ తదితరులున్నారు.

# వేములవాడ వార్త

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**చందుర్తి, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చందుర్తి బస్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి నాగం కుమార్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పటికైనా అధికారంలోకి వస్తుందని, రాహుల్ గాంధీ భావి భారత ప్రధాని అవుతారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తారని, అలాగే ఆగస్టు 15వ తేదీన రైతులకు 2లక్షల రుణ మాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. రాహుల్ గాంధీ ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గొట్టె ప్రభాకర్, మాజీ సర్పంచ్ నేతికుంట జలపతి, నాయకులు పులి సత్తయ్య, దేవస్వామి, భీమరాజు, కనకరాజు, దారం రామచంద్రం, దూది శ్రీనివాస్ రెడ్డి, సంపునూరి బాలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**చందుర్తి, ప్రభాతవార్త.**
చందుర్తి మండల కేంద్రానికి చెందిన పిట్టల మంజూలకు ఆర్థిక సహాయం అందజేశారు. హనుమకొండకు చెందిన వారు ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే చందుర్తి మండల కేంద్రానికి చెందిన పిట్టల మంజూల నెల రోజుల క్రితం ప్రమాదవశాత్తు బిల్డింగ్‌పై నుంచి పడి తీవ్ర గాయాలై రెండు కాళ్లు విరిగి మంచానికే పరిమితం అయిన విషయం తెలిసిందే. రెక్కాడితే డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన మంజూల ఆర్థిక పరిస్థితి బాగలేక మెరుగైన వైద్యానికి డబ్బులు లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న హనుమకొండ వాస్తవ్యులు నూగూరి చంద్రమోహన్ వారి మిత్ర బృందం సహకారంతో బుధవారం మంజులను పరామర్శించి, స్థానిక సిఐ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా మంజుల కుటుంబానికి రెండు నెలల సరిపడే నిత్యవసర సరుకులు, అలాగే నెల రోజులకు సరిపడే మాత్రలు, పండ్లతోపాటు కొంచెం నగదును బాధిత కుటుంబానికి అందజేసి, మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులే మిన్న అన్న నానుడిని నిజం చేస్తూ రెండు జిల్లాల సరిహద్దులను దాటుక వచ్చి ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ముందుకు వచ్చి ఎదుటి మనిషికి సహాయం చేయాలన్న గొప్ప ఆలోచన ఎంత గొప్పదో రుజువు చేశారు హన్మకొండ వాసులు. పిట్టల మంజులకు ఆర్థిక సహాయం అందజేసిన నూగూరి చంద్రమోహన్, ఎన్‌డిపిఓ కోదాడ మామిండ్ల శ్రీధర్ రెడ్డిఉ, వారి మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ అజీం, స్థానిక ఎంపిటిసి పులి రేణుక సత్యం గౌడ్, దారం చంద్రం, పులి నారాయణ, ప్రవీణ్ రావు, మేడిశెట్టి మధు తదితరులున్నారు.



## ఘనంగా జరిగిన రాహుల్‌గాంధీ పుట్టినరోజు



**కల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :**
మండలంలోని కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ పుట్టినరోజు వేడుకలను కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంలోనే ఎంతో అభివృద్ధి

### అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందజేశాం : జెడ్పి చైర్మన్ దావ వసంతసురేష్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
గత ప్రభుత్వంలోని అన్ని రంగాల్లో జిల్లాను అభివృద్ధి చేశామని జెడ్పి చైర్మన్ దావ వసంతసురేష్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో మినీ పద్మనాయక కళ్యాణ మండపంలో జెడ్పి చైర్మన్ దావ వసంతసురేష్ అధ్యక్షతన జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపిపి,జెడ్పిటిసి సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్. కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్, డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, అడిషనల్ కలెక్టర్ రాంబాబు,జెడ్పి సిఈవో రఘువరన్,జెడ్పి వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు, జెడ్పిటిసిలు, ఎంపిపిలు, జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం పలువురు సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో అసంపూర్తిగా ఆ రోడ్లు కలవట్లు పనులు ఉన్నాయని వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు.జెడ్పి చైర్మన్ దావ వసంత మాట్లాడుతూ అధికారులతో చెప్పి పూర్తి చేపిస్తామని ఐదు సంవత్సరాల కాలంలో జిల్లాలో రోడ్లు డ్రైనేజిలతో పాటు అనేక రంగాలలో ముందుండి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందజేశామని పేర్కొన్నారు.ఎంపిపి,జెడ్పిటిసి సభ్యుల ఆత్మీయ సమ్మేళనం పాల్గొన్న జిల్లా పార్టీ అధ్యక్షులు విద్యాసాగర్‌రావు, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్,మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోకబాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**నడికూడ,ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు నడికూడ మండల కేంద్రంలో మండల నాయకులు ఆధ్వర్యంలో జరిగాయి. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి మలహాల్‌రావు, నాయకులు మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొని వేడుకలు జరుపుకున్నారు.



## ఘనంగా రాహుల్‌గాంధీ బర్త్ డే



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో బుధవారం రాహుల్‌గాంధీ బర్త్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ నాయకులు కేక్‌కట్ చేసి స్వీట్ పంపిణీ చేసి బర్త్‌డే శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గిరి నాగభూషణం,కొండ శంకర్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేందర్‌రెడ్డి,కొత్త మోహన్, దుర్గయ్య, గుండె జగదీశ్వర్,రాజేందర్,కిశోర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట, యువత దేశ భవితపై పాటల రూపంలో అవగాహన

### అవగాహన కల్పించిన తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం



ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం మైదంబండ గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం సభ్యులు బడిబాట, యువత దేశ భవితపై పాటల రూపంలో బుధవారం ప్రజలకు అవగాహన కల్పించారు. బడి బాటపై పాటల రూపంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫారాలు అందిస్తుందని, ఇంగ్లీష్ మీడియం విద్యా బోధన కల్పిస్తుందని, మధ్యాహ్న భోజనం అందిస్తుందని, అర్హత, అనుభవం గల ఉపాధ్యాయులచే ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా బోధన అందిస్తుందని, తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా యువత చెడు మార్గంలో వెళ్లకుండా సన్మార్గంలో నడవాలని, నేటి యువత రేపటి దేశ భవితని యువతరం గ్రహించాలని, తల్లిదండ్రులు కన్న కలలు నిజం చేయాలని అవగాహన పరిచారు. వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి కళాకారులు కొండ్ర వెంకన్న గౌడ్, ఇల్లందుల మల్లేష్ గౌడ్, జనగామ రాజన్న, ఈదునూరి పద్మ, దీకొండ శ్రావణ్, బుర్ర శంకర్ గౌడ్, సలేంద్ర రాజన్న, జిన్న రమ, కన్నూరి రేణుక, కట్కూరి శ్రీవల్లి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మంథని వార్త

## దేశ ప్రజల అభ్యున్నతికి పోరాడుతున్న గొప్ప వ్యక్తి రాహుల్ గాంధీ

### కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ

### ఘనంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



ముత్తారం, ప్రభాతవార్త.

ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ముచ్చెమటలు పట్టిస్తూ దేశ ప్రజల అభ్యున్నతికి పోరాడుతున్న గొప్పనేత రాహుల్ గాంధీ అని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. రెండు సార్లు ప్రధానిగా అవకాశం వచ్చిన వద్దని వదులుకున్న గొప్ప వ్యక్తి రాహుల్ గాంధీ అని, రాబోయే రోజుల్లో దేశానికి తప్పక రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని ముత్తారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత్ జోడో యాత్ర భారత దేశ వ్యాప్తంగా చేసి కాంగ్రెస్ పార్టీకి రాహుల్ గాంధీ పూర్వ వైభవం తీసుకొచ్చారని అన్నారు. రాహుల్ గాంధీ ఇలాంటి మరెన్నో పుట్టిన రోజు వేడుకలను జరుపుకోవాలని, రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు వాజీద్ పాషా, కాంగ్రెస్ నాయకులు తాటిపాముల శంకర్, కోల విజయ్ గౌడ్, బోడ రత్నాకర్ తదితరులున్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన బోయిని పోచయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబాన్ని కాంగ్రెస్ ఓబిసి మండల అధ్యక్షులు అల్లంకుమారస్వామి బుధవారం పరామర్శించారు. మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, పోచయ్య మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ అధ్యక్షులు పందుల రాజ్‌కుమార్, యూత్ సభ్యులు దొమ్మటి రాజేందర్, పర్ష ఓదెలు, నరేష్, శేఖర్, రాజు, సదయ్య, విశ్వారంతోపాటు తదితరులున్నారు.



## గాలి బీభత్సవానికి సెలూన్ షాపు ధ్వంసం





కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలంలో మంగళవారం వర్షంతో పాటు గాలి రావడంతో గాలిబీభత్స వానికి గంగారం గ్రామానికి చెందిన రాసకొండ సదయ్య గ్రామంలోని కోణాలకుంట కట్టపై సెలూన్ షాపు ఏర్పాటు చేసుకొని గత కొన్ని సంవత్సరాలుగా జీవనోపాధి పొందుతున్నాడు. మంగళవారం భారీ ఈదురుగాళ్లతో వర్షం పడగా పక్కనే ఉన్న చెట్టు సెలూన్ షాప్ పైన పడటంతో షాపు పూర్తిగా దెబ్బతింది. బుధవారం ఉదయాన్నే తన సెలూన్ షాపు కు పోయి చూడగా చెట్టు పడి సెలూన్ ధ్వంసం చూసి దిగ్బ్రాంతి చెందాడు. గత కొన్ని సంవత్సరాల నుండి సెలూన్ షాపు నడిపిస్తూ భార్య,పిల్లలను పోషించుకుంటున్నానని హఠాత్తుగా షాపు పూర్తిగా పాడవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ప్రజా ప్రతినిధులకు, అధికారులకు తెలియజేశాడు. వెంటనే స్పందించిన మండల మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్,సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించడంతో మండల రెవెన్యూ అధికారులు వచ్చి పంచనామా నిర్వహించి వివరాలు సేకరించారు. సుమారు రెండు లక్షల రూపాయల వరకు నష్టం జరిగిందని ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని అధికారులు తెలిపారు. అలాగే మండలంలోని పెగడపల్లి గ్రామం నుండి మండల కేంద్రం వరకు గాలి బీభత్సవానికి గురైన రహదారికి ఇరువైపులా వద్ద చెట్లలను తొలగించి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా సారయ్యగౌడ్ తనసొంత ఖర్చుతో రెండు ప్రొక్లైన సహాయంతో చెట్లను తీసివేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెలూన్ షాపు పూర్తిగా ధ్వంసం అయినందుకు విచారం వ్యక్తం చేస్తూ బాధితుడిని పరామర్శించి ప్రభుత్వం తరపున న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై ఓంకార్ యాదవ్,మాజీ సర్పంచులు కొనుకటి మల్లారెడ్డి, ఈద సత్యనారాయణరెడ్డి,గ్రామ కార్యదర్శి రమేష్,గ్రామశాఖ అధ్యక్షులు బద్రి,ముస్కు మధు,గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నాబార్డ్ ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం



ఎలిగేడు,ప్రభాతవార్త :

లోకపేట గ్రామంలో పోస్టాఫీసు ద్వారా ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో నాబార్డ్ ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా పోస్టాఫీసు,ఇన్సూరెన్స్ పథకాల గురించి ప్రజలకు తెలియజేయడం జరిగింది. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అకౌంట్లు,గ్రూప్ ఆక్సిడెంట్ గార్డ్ ఇన్సూరెన్స్ చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఐపిపిబి సీనియర్ మేనేజర్,కొట్టే శ్రీనివాస్,తాజా మాజీ సర్పంచ్,ఉపసర్పంచ్,పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండల కేంద్రంలో బుధవారం రోజున బస్టాండ్ ఆవరణలో యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి,స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జూలపల్లి మండల ఎంపిటీసీల ఫోరం మండల అధ్యక్షులు దండే వెంకటేశ్వర్లు,కోరేపు సంపత్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఫకీర్ మహ్మద్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కందుకూరి అంజయ్య, చిదురి శ్రీనివాస్;మాజీ కోఆప్షన్ సభ్యులు గౌస్ పాషా,ముమ్మాడి రవి,దాడి కుమార్,కొట్టే సంజీవ్,చెరుకు కనకయ్య, నెరువట్ల రమేష్,పిడుగురాళ్ల ప్రభాకర్,పొట్యాల బీరయ్య, పెసర లచ్చయ్య, మహంకాళి కిట్టు,తోట కుమార్,తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవ వేడుకులు

జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండల కేంద్రంలో బుధవారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ సికిల్ సెల్ డే సందర్భంగా ప్రజలకు వ్యాధి గురించి అవగాహన నిర్వహించడం జరిగింది. ప్రతి సంవత్సరం జూన్ 19 న,ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సంవత్సరం ఆవారం యొక్క థీమ్ హోప్ త్రూ ప్రోగ్రెస్ అడ్వాన్సింగ్ సికిల్ సెల్ కేర్ గ్లోబల్‌గా సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్న లక్షలాది మందికి కళంకాన్ని తగ్గించడానికి మరియు అర్థవంతమైన మార్పును తీసుకురావడానికి ఐక్యత,సామూహిక స్వరాలు,అధిక అవగాహన యొక్క ప్రాముఖ్యతను ఈ థీమ్ నొక్కి చెబుతుంది. ఈ కార్యక్రమంలో మండల వైద్య అధికారి సంపత్‌రెడ్డి,వైద్య సిబ్బంది,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండల కేంద్రంలో బస్టాండు సమీపంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ వేడుకలలో భాగంగా కార్యకర్తలకు బాటసారులకు స్వీట్లు, పండ్లు పంచారు. అనంతరం పాఠశాలకు వెళ్లి పరీక్ష ప్యాడ్లతో పాటు బనానా స్వీట్లు పంచి రాహుల్ గాంధీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంతాజీ తంగళ్లపల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నగరాభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నాం

**నగర మేయర్ గుండు సుధారాణి**
**మేయర్ కమిషనర్‌ను కలిసిన మాల్దీవ్స్ కౌన్సిల్ సభ్యులు**
**అభివృద్ధి పనులపై పవర్ పాయింట్ ద్వారా వివరణ**
**మాల్దీవ్స్ కౌన్సిల్ సభ్యులను సత్కరించిన మేయర్, కమిషనర్**



పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. బుధవారం కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) సమావేశ మందిరంలో మాల్దీవ్స్ కౌన్సిల్ సభ్యులకు నగరంలో చేపట్టబడి కొనసాగిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిడబ్ల్యుఎంసి శానిటేషన్ విభాగంలో అవలం బిస్తున్న విధానాలు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో చేపట్ట బడుతున్న పనులు స్మార్ట్ సిటీ పథకం కింద చేపట్ట బడిన పనులు మెప్మా సంబంధించి స్వయం సహాయ మహిళ సభ్యులు ఆర్థిక అభివృద్ధికి తోడ్పడు తున్న వివిధ పథకాలు బల్దియా సమకూర్చుకుంటున్న ఆర్థిక వనరుల గురించి ఆయా విభాగాల ఉన్నతా ధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాల్దీవుల కౌన్సిల్ సభ్యులకు క్షుణ్ణంగా వివరించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ బల్దియా సమకూర్చుకునే ఆదాయ వనరులైన పట్టణ ప్రణాళిక, పన్నుల వసూళ్ల ద్వారా ఆర్థిక వనరులను పెంపొందించు కోవడం జరుగుతుందని, జిడబ్ల్యుఎంసి ఆదరించి అవ లంబిస్తున్న శానిటేషన్ నిర్వహణకు విధి విధానాలు పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా వివరించడం జరిగిందని, ఉద్యానవన విభాగం చక్కని పని తీరును కనబరుస్తున్నదని, ఎవెన్యూ మీడియన్ బ్లాక్ ప్లాంటేషన్లతో పాటు పార్కులు నర్సరీల నిర్వహణ చేస్తున్నదని, ప్రతి సంవత్సరం వార్షిక బడ్జెట్‌లో 10 శాతం గ్రీన్ బడ్జెట్‌కు నిధులు కేటాయిస్తున్నామని, ఇంజనీరింగ్ అభివృద్ధి పనులకు సంబంధించి స్మార్ట్ సిటీలో భాగంగా నగర వ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వాటిని పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా అధికారులు వివరించారని, ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన కమిషనర్ పనితీరు అద్భుతంగా ఉందని, అన్ని విభాగాలను సమన్వయం చేస్తున్నారని, గత రెండు నెలలుగా ఎన్నికల విధుల్లో ఉన్నప్పటికీ ఉత్తమ పనితీరును కనబరిచారని, నగరంలో 66 మంది



కార్పొరేటర్లు ఉన్నారని వారు కూడా వివిధ అభివృద్ధి పనుల్లో సహకారం అందిస్తారని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాంస్కృతిక వారసత్వమైన వరంగల్ నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని, ఈ నగరానికి దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని రైల్వేజోన్‌లతో కనెక్టివిటి ఉందని, గతంలోనే ఏర్పాటు అయిన ఉన్న ఎయిర్ పోర్టును తిరిగి పునరుద్దరించడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, హైదరాబాద్ తర్వాత రెండో అతిపెద్ద నగరమైన వరంగల్‌పై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించి నగరం ఎదుర్కొంటున్న అతి ప్రధాన సమస్య స్టార్మ్ వాటర్ డ్రైన్‌ల లేమి అని, వాటిని నిర్మించడానికి ప్రభుత్వం టియు ఎఫ్ఐడిసి కింద రూ.250 కోట్లు కేటా యించిందని, ప్రతి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటున్నదని అన్నారు. నగరంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు పన్నుల వసూళ్లు, నీటి సరఫరా, ప్రజావాణి వ్యవస్థ, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలను ఒకేచోట కేంద్రీకృతం చేసి వీక్షించి తగు సలహాలు సూచనలు అందించేలా బల్దియా ప్రధాన కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ కమాన్ కంట్రోల్ సెంటర్ (ఐసిసిసి)ను ఏర్పాటు చేయడం జరిగిందని మేయర్ తెలిపారు. ఈ సందర్భంగా మాల్దీవ్స్ కౌన్సిల్ సభ్యులను మేయర్, కమిషనర్లు శాలువాతో సత్కరించి పూలమొక్కలను అందించారు. అనంతరం మాల్దీవ్స్ కౌన్సిల్ సభ్యులు మేయర్, కమిషనర్లతో పాటు ఉన్నతాధికారులకు జ్ఞాపికలను ప్రదానం చేశారు. అనంతరం మాల్దీవు కౌన్సిల్ సభ్యులు నగరంలో అవలంబిస్తున్న అత్యున్నత పద్ధతులను క్షేత్ర స్థాయిలో రాంపూర్ బయో మైనింగ్ ప్లాంట్‌ను, ప్రగతి నగర్‌లో మురుగు నీటి శుద్ధికరణ కేంద్రాన్ని పరిశీలించారు. తమ దేశంలో వీటి అమలుకు సహాయ సహ కారాలు అందించ చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాల్దీవ్స్ కౌన్సిల్ సభ్యులతో పాటు అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, బల్దియా ఎస్ఈలు కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర, పిఆర్ఓ ఆయూబ్ ఆలీ, సిఎంహెచ్ఓ డా.రాజేష్, హెచ్ఓ రమేష్, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారావు, రవీందర్, డిసి పి.ప్రకాశ్ రెడ్డి, ఈఈలు రాజయ్య, సంజయ్ కుమార్, స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ ఒలేటి పాల్గొన్నారు.

# గర్భిణీలు,చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

**- అంగన్‌వాడీకేంద్రాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి**
**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

అంగన్వాడీల్లో గర్భిణీలు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. బుధవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సీడీపీవోలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లతో అంగన్‌వాడీ కేంద్రాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల నమోదుశాతం పెరగాల న్నారు. కొత్తగా పిల్లల నమోదును పెంచాలని సూచించారు. అంగన్ వాడీ కేంద్రాలలో టీచర్లు, సిబ్బంది ప్రతీరోజు తప్పనిసరిగా హాజరుకావాలని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. చిన్నారుల స్క్రీనింగ్, బరువును అత్యంత జాగ్రత్తగా కొలవాలని, ఈ నెల 29వ తేదీ వరకు ఈ ప్రక్రియను పూర్తిచేయాలని, జిల్లాలో 0–5ఏళ్ల చిన్నారులు 23,777మంది ఉన్నారన్నారు. అంగన్‌వాడీ టీచర్లు పిల్లల తల్లిదండ్రులకు పౌష్టికాహారం, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లభించే ఆహారంపట్ల అవగాహన కల్పించాలని సూచించారు. యాక్షన్‌ప్లాన్‌ను రూపొందించి ఎప్పటికప్పుడు నివేదికను సమ ర్పించాలని సీడీపీవోలను ఆదేశించారు. చిన్నారుల బరువుపై సూపర్వైజర్లు, ప్రాజెక్టు అధికారులు ప్రతీరోజు అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి పర్యవేక్షించాలన్నారు. గర్భిణీలు, చిన్నారులకు అందించే ఆహారంపై ప్రత్యేక దృష్టిసారించాలని, అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే గుడ్లు, పాలు, కూరగాయలు తదితర వాటిపై నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, వాటి వివరాలను



రిజిస్టర్‌లలో నమోదు చేయాలని పేర్కొన్నారు. స్టాక్ రిజిస్టర్‌లను, స్టాక్‌ను సరైన విధంగా నిర్వహించాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల పిల్లలకు ఆల్ఫాబెట్లు, నంబర్‌లను, హ్యాండ్‌రైటింగ్ బేసిక్ విద్యను నేర్పించాలని, ప్రాథమికంగా ఐదు కిచెన్ గార్డెన్‌లను ఏర్పాటు చేసి ఆకుకూరలు, కూరగాయల మొక్కలను నాటి పెంచాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్లాస్టిక్ వాడాన్ని నిషేధించాలని, దానిపై సర్టిఫైడ్ నివేదికను సమ ర్పించాలని సూపర్‌వైజర్లు, సెక్టార్ అధికారులకు స్పష్టం చేశారు. సఖి కేంద్రాల్లో నమోదయ్యే కేసులను పరిశీలించి బాలిక సంరక్షణ నేపథ్యంలో గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం గావించి అవగాహన కార్యక్రమాలు చేప ట్టాలని అన్నారు. జిల్లాలో బాల్యవివాహాలు జరగకుండా అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. సమావేశంలో డీడబ్ల్యుఓ జయంతి, డీసీపీఓ రవికాంత్, ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో రమాదేవి, ఫ్లోరెన్స్ సూపర్‌వైజర్లు, పోషణ్ అభ్యాన్ సిబ్బంది, సఖి సిబ్బంది, బాలల పరిరక్షణ సిబ్బంది, చిల్డ్రన్ హోం సూపరింటెండెంట్, ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, ఎఫ్ఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలిక సిఈఓ ఉద్యోగానికై ధరఖాస్తులు

నెల్లికుదురు, ప్రభాతవార్త

మండలంలోని మహిళా రైతు ఉత్పత్తిదారుల తాత్కాలిక ముఖ్యకార్య నిర్వాహణ అధికారి( సిఈఓ) ఉద్యోగం కొరకై దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎఫ్‌పిసి చైర్మెన్ కాలేరు రమ,వెలుగు ఏపిఎం వరదయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ ఉద్యోగానికై అభ్యర్ధుల వయస్సు 35సం.లోబడి,ఏదేని గుర్తింపు పొందిన విద్యాసంస్థల నుండి అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్,అగ్రికల్చర్ మార్కెటింగ్,అగ్రికల్చర్ డిప్లమ,అగ్రికల్చర్ బిజినెస్ మేనేజ్‌మెంట్ తత్సమాన కోర్సులో అర్హత కలిగి,ఒక్క సంవత్సరం వ్యవసాయ అనుభవం కలిగి ఉండాలన్నారు.ఎఫ్‌పిసి షేర్ కలిగిన మహిళా సంఘాల సభ్యులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు.ఆసక్తి కలిగిన అభ్యర్థులు జూన్ 24లోపు మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో సంబంధిత దరఖాస్తు పత్రాలను అందచేయాలని సూచించారు.దరఖాస్తుల పరిశీలన అనంతరం మౌఖిక పరీక్ష నిర్వహించి అర్హులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

## పీజీటీ-బయోసైన్స్ ఉద్యోగ నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

జనగామ టౌన్, జూన్ 19 (ప్రభాతవార్త) :

జనగామ జిల్లాలోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో పనిచేయుటకు ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన ఖాళీగా ఉన్న పీజీటీ – బయోసైన్స్ ఉద్యోగ నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి బి.రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంబంధిత సబ్జెక్ట్‌లో 50శాతం మార్కులతో పీజీ పూర్తిచేసి బీఈడ్ అర్హత కలిగి 44సంవత్సరాల వయసులోపు ఉన్నవారు, భోధనలో మూడుసంవత్సరాల అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థులు జనగామ జిల్లాకు చెందిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి తెలిపారు. విద్యార్హతలు, నియమ నిబంధనలకు సంబంధించిన వివరాలకు జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయంలో జనగామలో సంప్రదించగలరని, దర ఖాస్తులను ఈనెల 20వ తేదీ నుంచి 25వ తేదీ సాయంత్రం 4.30గంటల లోపు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రూమ్ నెంబర్ ఎఫ్–25 నందుగల జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పించా లన్నారు. మరిన్ని వివరాలకు 9951933034 / 9059679793 నంబరులో సంప్ర దించాలన్నారు.

## సికిల్‌సెల్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

కురవి, ప్రభాతవార్త



సికిల్‌సెల్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యురాలు విరాజిత అన్నారు. ప్రపంచ సికిల్‌సెల్ అనీమియా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజలకు సికిల్‌సెల్ వ్యాధిపై అవగాహన కల్పించాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. రక్తహీనత, కీళ్ల నొప్పులు, పెరుగుదల లోపం, దృష్టిలోపం తదితర లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యున్ని సంప్రదించి సికిల్‌సెల్ పరీక్ష చేయించుకోవాలన్నారు. 40ఏళ్ల వయసు లోపు ఉన్న వారు ఈ పరీక్ష చేయించుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపిడివో వీరబాబు, ఎంపివో విజయలక్ష్మి, నర్సులు అనురాధ, రవిత, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నిరంతర విద్యుత్ సేవలు అందించాలి : విద్యుత్ సిఎండి

నెల్లికుదురు, ప్రభాతవార్త



ప్రజలకు నాణ్యమైన నిరంతర విద్యుత్ సేవలు అందించాలని టిజిఎన్ పిడిసిఎల్ సిఎండి వరుణ్‌రెడ్డి విద్యుత్ అధికా రులకు దిశా,నిర్దేశం చేశారు. బుధవారం మండల ంలోని నల్లగుట్ట తండాలో చేపడుతున్న విద్యుత్ పనుల పురోభివృద్దిని పరిశీలించారు.అనంతరం మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ నిర్వాహణను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ...ప్రజలకు నిరంతరం విద్యుత్‌ను ఏలాంటి కోతలు లేకుండా (అంతరాయం) అందించాలని,విద్యుత్ ప్రమాధాలు జరుగకుండా ప్రతి ఉద్యోగి ఎప్పుడికప్పుడు అన్వేషిస్తుండాలని పలు సూచనలు సలహాలు అందచేశారు.ఈ కార్యక్రమంలో జిఎం వరంగల్ రాజు చౌహాన్,ఎస్ఈ మహబాద్ జె నరేష్,డిఈ టెక్ సిఎండి అనీల్ కుమార్,డిఈ ఆఫరేషన్ తొర్రూరు జి మదుసూదన్,డిఈ ఆఫరేషన్ మహబాద్ విజయ కురమార్, నెల్లికుదురు ఏఈ సింధు,బార్గవి,సబ్ ఇంజనీర్ హరీష్,విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా ఆలయాల అభివృద్ధికి కృషి చేద్దాం





- కొండగట్టు అంజన్నను దర్శించుకున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**మల్యాల (జగిత్యాల జిల్లా), ప్రభాత వార్త:** గత పాలకుల నిర్లక్ష్యం వల్లనే రాష్ట్రంలోని ఆలయాలు అభివృద్ధికి నోచుకోలేదని, తాము సహకరిస్తామన్న వారు సహకరించలేదని, హిందూ ధర్మ రక్షణ కోసం కట్టుబడి సమాజానికి పాటుపడటమే తన లక్ష్యమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎన్నికల సందర్భంగా అంజన్న సన్నిధిలో కట్టిన ముడుపును ఈ సందర్భంగా చెల్లించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కొండగట్టు ఆలయానికి తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుండి కూడా వేల సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారని, ఇక్కడ అభివృద్ధి పై గతంలో పాలకులు తీవ్ర నిర్లక్ష్యం చేశారని, తాను ఎన్నోసార్లు అభివృద్ధి కోసం సహకరించాలని కోరిన వారు ససేనమి రా అనడం వల్లనే అభివృద్ధికి నోచుకోలేదన్నారు. తాను ఇక్కడ ఎంపిగా, కేంద్ర సహాయ మంత్రిగా కొండగట్టు అంజన్న ఆలయం అన్ని విధాల అభివృద్ధికి స్థానిక అర్చకులు సూచనలతో పాటు తాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో కలిసి అభివృద్ధికి పాటుపడతామని అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధికి రాజకీయాలను పక్కనపెట్టి రాజకీయాలను అభివృద్ధి పరుస్తామని తాను ఇదే కొండగట్టు వేదిక నుండి పిలుపునిస్తున్నానని అన్నారు. తను ఎన్నికల్లో అధిక మెజార్టీ సాధించి గెలవడం కార్యకర్తల కృషి ఎంతో ఉందన్నారు. తాను రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న కాలంలో ప్రజా సంగ్రామ యాత్ర చేపట్టి రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణులతో పాటు ప్రజల సమస్యలను తెలుసుకోని యాత్రను విజయవంతం చేయడం పార్టీ జాతీయ అధిష్టానం తనను గుర్తించి కేంద్రం సహయ మంత్రిగా అవకాశం కల్పించడం తన అదృష్టమన్నారు. తనపై విశ్వాసం కలిగి గెలిపించిన కరీంనగర్ నియోజకవర్గ ప్రజలకు అన్ని వేళలా సేవలందిస్తామని, తనకు మంత్రి బాధ్యతలు అప్పగించిన అధినాయకత్వంకు విశ్వాసం తో పదవి నిర్వహించి మంత్రిగా రాష్ట్రంలో అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు సత్యనారాయణ రావు, మాజీ ఎమ్మెల్యే సుద్దాల దేవయ్య, మల్యాల మండలం బిజెపి అధ్యక్షులు నేరెళ్ళ శ్రావణ్ తో పాటు బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

# నైపుణ్యతతో మెరుగైన ఆదాయం సాధ్యం

- రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు



**మంథని-ప్రభాతవార్త:** ప్రస్తుత సమాజంలో మంచి నైపుణ్యం గల వ్యక్తులు విద్యావంతుల కంటే అధికంగా ఆదాయం సంపాదిస్తున్నారని, మంచి నైపుణ్యత ఉంటే మెరుగైన ఆదాయం సాధ్యమవుతుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. బుధవారం మంత్రి శ్రీధర్‌బాబు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె అరుణ శ్రీ తో కలిసి మంథనిలోని తన క్యాంపు కార్యాలయంలో న్యాక్ ఆద్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనకు మంచి నైపుణ్యం ఉంటే దేశ, విదేశాలలో మంచి ఆదాయంతో అనేక ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ప్రస్తుతం ఇంజనీరింగ్ చదివిన గ్రాడ్యుయేట్‌ల కంటే శిక్షణ పొంది నైపుణ్యం కలిగిన ప్లంబర్, కార్పెంటర్ మొదలగు వృత్తుల వారు అధికంగా సంపాదిస్తున్నారని మంత్రి తెలిపారు. న్యాక్ శిక్షణ కేంద్రం ద్వారా ప్రజలకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. కుట్టు మిషన్లలో శిక్షణ పొందిన మహిళలు తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు అప్‌గ్రేడ్ చేసుకోవాలని, బహిరంగ మార్కెట్ లో నైపుణ్యం కలిగిన టైయిలర్లకు మంచి డిమాండ్ ఉందని, ఎంబ్రాయిడరీ వంటీ విద్యలో సైతం శిక్షణ తీసుకుంటే మరింత మెరుగైన ఆదాయం ఆర్జించవచ్చని మంత్రి సూచించారు. యువతకు మంచి నైపుణ్యాలతో శిక్షణ అందించే దిశగా పెద్దపల్లిలో టాస్క్ కేంద్రం ఏర్పాటు చేశామని, అదేవిధంగా మంథనిలో సైతం ట్రేడ్స్ సంబంధిత శిక్షణా కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మహిళా సాధికారత దిశగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పి.రమ. ఎంపీపీ కొండా శంకర్ సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరం





మొదటి పేజి తరువాయి..

జిల్లా వ్యాప్తంగా మైనర్ డ్రైవింగ్‌లపై (18 సంవత్సరాలు నిండని పిల్లలకు) ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని తల్లిదండ్రులు, వాహన యజమానులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నడుపమని ప్రోత్సహించడం వలన తెలిసి తెలియని డ్రైవింగ్‌తో ప్రమాదాలు సంబవిస్తున్నాయని దీంతో మైనర్ డ్రైవింగ్‌పై జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి 361 వాహనాలను సీజ్ చేయడం జరిగిందన్నారు. బుదవారం సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్ల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ కారణం లేని మరణం ఒక రోడ్డు ప్రమాదమేనని ట్రాఫిక్ నిబందనలు రోడ్డు నిబందనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రోత్సహించవద్దన్నారు. తల్లిదండ్రులకు, వాహన యజమానులు పిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పిల్లలు వాహనాల విషయంలో కావాలని తల్లిదండ్రులను బెదిరించి తెలియకుండ తీసుకెళ్ళిన పోలీస్ వారికి సమాచారం ఇస్తే ఆ వాహనాన్ని సీజ్ చేస్తామని ఎస్పీ తెలిపారు. పిల్లలకు వాహనాలు ఇవ్వడం ఏదైనా జరగరాని ఘటనలు జరిగితే కుటుంబం జీవితాంతం బాదపడాల్సి వస్తుందని పిల్లలను రోడ్డు ప్రమాం ద్వారా దూరం చేసుకోవడం తల్లిదండ్రులకు తీరని లోటన్నారు. మైనర్ డ్రైవింగ్, రోడ్డు నిబందనలు ట్రాఫిక్ నిబందనల గురించి జిల్లాలో అన్ని పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థినీలకు రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ తరగతులు ద్వారా విద్యార్థి దశనుంచే నిర్వహించడం జరుగుతుందన్నారు. దేశ భవిష్యత్తు నిర్ణయించేది యువత అని అలాంటి యువత డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలై వారి భవిష్యత్తును అందకారంలోకి నెట్టివేసుకుంటున్నారని అన్నారు. మత్తు పదార్థాలకు బానిసలు కాకుండ కాపాడే బాద్యత అందరిపై ఉందని జిల్లా పరిధిలో గంజాయికి సంబందించిన సమాచారం అందించి ప్రతి ఒక్కరు బాగస్వామ్యం కావాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, సిఐలు సదన్ కుమార్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతి భద్రతలు ఎక్కడైతే పటిష్టంగా ఉంటాయో అక్కడే అభివృద్ధి సాధ్యం





- జిల్లా పోలీసు శాఖ శాంతి భద్రతల పరిరక్షణతోపాటు సామాజిక కార్యక్రమాలు చేయడం అభినందనీయం
- వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- దేవాదాయ శాఖ సహకారంతో 10లక్షల రూపాయలతో 45 సిసి కెమరాల ఏర్పాటు

**వేములవాడ, ప్రభాతవార్త:** శాంతి భద్రతలు ఎక్కడైతే పటిష్టంగా ఉంటాయో అక్కడే అభివృద్ధి సాధ్యమని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణ కేంద్రంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో వేములవాడ దేవాదాయ శాఖ సహకారంతో 10లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన 45 సిసి కెమరాలను పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ రాజరాజేశ్వర దేవాలయానికి వివిధ ప్రాంతాల నుంచి నిత్యం వందలాది మందిగా వచ్చే భక్తులు వేములవాడ పట్టణ ప్రజల భద్రత దృష్ట్యా పోలీసు శాఖ ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ సహకారంతో పట్టణ పరిధిలో 45 సిసి కెమరాలు ఏర్పాటు చేయడం హర్షణీయమని అన్నారు. ప్రజల రక్షణ, భద్రత గురించి పోలీసులు ఎల్లవేళలా పని చేయడం జరుగుతుందని, ప్రజలు స్వేచ్ఛ, స్వతంత్రంగా జీవించడానికి పోలీసు సేవలు ఎప్పుడూ అందుబాటులో ఉంటాయని అన్నారు. జిల్లా పోలీసు శాఖ శాంతి భద్రతల పరిరక్షణతోపాటు సామాజిక కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించడం అభినందనీయమని అన్నారు. దేశ భవిష్యత్‌ను నిర్ణయించే యువత గంజాయి, మత్తు పదార్థాల బారీన పడకుండా రాష్ట్రంలో పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరిగిందని, జిల్లా పోలీసు శాఖ డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడానికి వినూత్న కార్యక్రమాలు చేపడుతూ డి ఆడిక్షన్ సెంటర్ ఏర్పాటు, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. శాంతి భద్రతల పర్యవేక్షణకు, నేరాల చేధనకు సిసి కెమరాల ఏర్పాటుకు ప్రజలు, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సిసి కెమరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ సిసి కెమరాలు ఉండటం వలన నేరస్తులు నేరం చేయడానికి ఒకటికి రెండు సార్లు ఆలోచిస్తారని, సిసి కెమరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగిన సిసి కెమరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని, సిసి కెమరాలు మరింత భద్రత కల్పిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్ర చారి, టెంపు ఈఈ రాజేష్, సిఐలు వీర ప్రసాద్, శ్రీనివాస్, ఎస్ఐలు మారుతి, అంజయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# 'అటవీ' భూముల 'ఆక్రమణ'

- పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు



**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** మెట్‌పల్లి మండలంలోని రంగారావుపేట – ఆత్మనగర్ ఫారెస్ట్ ప్రాంతంలో, ఆత్మనగర్ అమృత్ సరోవర్ వద్ద ఇటీవల అటవీ భూమిలో చెట్లను నరికి చదును చేసినా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. వివరాల్లోకి వెళ్తే.. గత ప్రభుత్వం గిరిజనులకు పోడు భూములకు పట్టాలు ఇస్తామని ప్రకటించగా.. అర్హులు కానీ వారు సైతం పట్టాలు పొందాలనే దురాశ కలిగింది. దీంతో కొందరూ నాయకుల అండదండలతో అటవీ ప్రాంతంలో ఉన్న చెట్లను నరికి వేసి, ట్రాక్టర్‌లతో చదును చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇదంతా జరుగుతున్నా అటవీ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఇకనైనా సంబంధిత ఫారెస్ట్ అధికారులు స్పందించి మెట్‌పల్లి మండలంలోని అటవీ ప్రాంతంలో అటవీ భూముల ఆక్రమణకు అడ్డుకట్ట వేసి, అడవిని రక్షించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.